ANDHRA JYOTI VIJAYAWADA Regd No HVJ 37

★★★★ Telephones 74212 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 165

విజయవాడ, డిసెంబరు 17, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

మీకు పైసా ఖర్చులేదు!!!

దివిపోయిన వ్యక్తులను తిరిగి జీవంపోసి, ఒక చిన్న ప్రాంతంలో ఉన్న లోకాన్ని 5000 మందికి సంతృప్తిగా పంచి కుళ్ళు మూగ చెవిటి గుడ్డి ఎడిపాతం మొదలగు వ్యాధులతో బాధపడే వ్యక్తులను క్షణంలో ఆరోగ్యవంతులను చేసిన మహాపురుషుని గురించి తెలిసికో దలచుకున్నారా! అయితే మీ చిరునామా మాకు తెల్పండి

పూర్తిగా ఉచితంగా (మీకు పోస్టు ఖర్చులు కూడా లేకుండా) ఆ మహా వ్యక్తిని గురించి తెలిపే ఒక అందమైన పుస్తకాన్ని మీకు పంపుతాము దీనికు పైసాకూడా ఖర్చు ఉండదు వెంటనే వ్రాయండి

ఫార్ కార్నర్స్ పోస్టుబాక్సు) 315 విజయవాడ-2 FAR CORNERS

PHILIPS ఫిలిప్స్ బల్బులు

సాదా బల్బులు అల్ట్రా బల్బులు సాదా ట్యూబులైట్లు రిఫ్లెక్టా ట్యూబులు డార్కెస్ బల్బులు రిఫ్లెక్టా బల్బులు మెర్క్యురీ బల్బులు డైరెక్ట్ బల్బులు (చోక్ లేకుండా వెలిగేవి) హాలోజెన్ లాంపులు ఇంకా ఎన్నో రకాల బల్బులు

— డిస్ట్రిబ్యూటర్లు —

సోనోవిజన్, ఏలూరురోడ్, విజయవాడ-2.

వచ్చే విద్యాసంవత్సరం నాటికి రాష్ట్రంలో రెండు కొత్త యూనివర్సిటీలు

నిపుణుల సంఘంతో చర్చల అనంతరం ముఖ్యమంత్రి వెంగళరావు ఆశాభావం

ధూమపానం వల్ల మెదడుకు ప్రమాదమట!

"నిజమేగాని, అలాంటి ఆలోచనలు పెట్టుకుని ఏ మెదడు పాడుచేసుకోకు!"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16— వచ్చే విద్యాసంవత్సరంనాటికి రాష్ట్రంలో రెండు కొత్త యూనివర్సిటీలు ఏర్పడగలవన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వ్యక్తం చేశారు.

వరంగల్లు గుంటూరులలో ప్రస్తుతం వున్న పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను పూర్తి విశ్వవిద్యాలయాలుగా మార్చడానికి గల సౌకర్యాలను పరిశీలించి నివేదిక సమర్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కడచిన నెలలో నియమించిన నిపుణుల సంఘం సభ్యులను కలుసుకొన్న తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై ఆశాభావాన్ని వ్యక్తంచేశారు

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతినిధి కూడా గల ఆ సంఘం సభ్యులకు ఆ యూనివర్సిటీల నిర్వహణకు కాగల (రికరింగ్, నాన్ రికరింగ్) వ్యయాన్ని భరించడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వున్నదని తాను చెప్పినట్టు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

రెండు యూనివర్సిటీలు నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మేరకు ఖర్చు కాగలదని ప్రశ్నించగా ఒక్కొక్క యూనివర్సిటీకి దాదాపు రెండు కోట్లు అవసరం కావచ్చునని ఆయన బదులు చెప్పారు.

ఈ యూనివర్సిటీల భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చెరి 40 లక్షలరూపాయలు సమకూర్చినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ఆ రెండు యూనివర్సిటీలకు ప్రతిఏడాది చెరి 25 లక్షల రూపాయలు సమకూర్చడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వున్నదని కూడా ఆయన వెల్లడించారు.

నిపుణుల సంఘం తన నివేదికను ఈనెలాఖరులోపుగా సమర్పించగలదని ముఖ్యమంత్రి చెప్పారు. ఆ కమిటీ సభ్యులు నేడు గుంటూరు వెడుతున్నారు.

వరంగల్లులో యూనివర్సిటీ నెలకొల్పడంలో చిక్కులేమీ లేవని కూడా ఆయన అన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధంగా ఇప్పటికి నూరు కాలేజీలు వున్నందువల్ల అది బాగా పనిచేయడానికి దానిని రెండు యూనివర్సిటీలుగా చేయడానికి సమయం ఆసన్నమైనదని, అందువల్ల గుంటూరులో కూడా యూనివర్సిటీ నెలకొల్పడం అవసరమని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తున్న కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్. సభాధ్యక్షతవహించిన గవర్నర్ శ్రీ ఓబులరెడ్డిని ఫొటోలో చూడవచ్చు

పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో తెలుగులో పాఠ్యాంశాలు

ప్రభుత్వ యోచనపై విద్యా మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16— పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులలో రాజకీయ శాస్త్రం, చరిత్ర పాఠ్యాంశాలను తెలుగు మీడియంలో ప్రారంభించాలన్న ప్రతిపాదన ప్రభుత్వంపరిశీలిస్తున్నదని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు తెలియజేశారు.

తెలుగు అకాడమి అధ్యర్యాన పునశ్చరణ గోష్ఠులను విద్యాశాఖ మంత్రి నేటి ఉదయం ప్రారంభిస్తూ, దశలవారీగా విశ్వవిద్యాలయ స్థాయివరకు తెలుగుమీడియం ప్రవేశపెట్టవచ్చునని, అందుకు ప్రారంభంగా రాజకీయ, సాంఘిక, ఆర్థిక, చరిత్ర శాస్త్రాలను తెలుగు మీడియంలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రారంభించడానికి కనీసం మూడు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయడం జరుగుతుందని అన్నారు.

తెలుగు అకాడమి ప్రచురణలపై పత్రికలలోవస్తున్న విమర్శల సంగతిని విద్యాశాఖ మంత్రి ప్రస్తావించి, ఇంకముందు అలాంటి పొరపాట్లు జరుగకుండా, పుస్తక ప్రచురణలో తగు జాగ్రత్తలు ఇవ్వవలసిందిగా కళాశాలల అధ్యక్షులకు సూచించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. శ్రీనివాసశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

అకాడమీ పునర్నిర్మాణ రచయితలు మౌలికంగా తెలుగులో ఆలోచించే పద్ధతిని అలవర్చుకోవాలని, అప్పుడే శక్తి సుడికారంతో తెలుగు వ్రాయగలుగుతామని ఆయన చెప్పారు. ఆ అలవాటును అలవర్చుకోవడానికి ఇలాంటి గోష్ఠులను విరివిగా ఉపయోగించుకోవలసిందిగా ఆయన కోరారు

అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, తెలుగు మీడియంను కొనసాగించడంలో ప్రభుత్వ విధానాలను విమర్శించారు. పట్టభద్ర తరగతుల వరకు తెలుగు మీడియం అమలుపరిచి, పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో ఆ పద్ధతి ప్రవేశపెట్టక పోవడంవల్ల, ఇంతవరకు చేసిన కృషి వ్యర్థమయిపోతుందని, విపరీత పరిణామాలు సంభవించే ప్రమాదం వుందని ఆయన హెచ్చరించారు.

జనసామాన్యం వాడుతున్న పదాలను క్రోడీకరించే కార్యక్రమాన్ని అకాడమి చేపట్టాలని, అప్పుడే భావ సమన్వయం మన్నుతుందని ఆయన అన్నారు

తెలుగు అకాడమి డైరెక్టరు శ్రీ ఎన్. వెంకటస్వామి తొలుత స్వాగతం చెబుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలలో మొత్తం అయిదు గోష్ఠులు జరపాలని నిశ్చయించామని తెలియజేశారు.

ఎదురైన ఇబ్బందులను అనుభవాలను గోష్ఠులలో చర్చించాలని అవి తమకు పుస్తక రచనలోను, ప్రచురణలోను తోడ్పడే విధంగా, అయిదు రోజులు ఈ గోష్ఠులు జరగాలని ఆయన అన్నారు

అకాడమి డిప్యూటీ డైరెక్టరు దాకరపు కొత్తపల్లి వీరభద్రరావు కృతజ్ఞతలు మొదటిరోజు గోష్ఠి ముగిసింది.

గుజరాత్‌లో కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యాలు

శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా మారుతున్నట్టు హితేంద్రదేశాయ్ ఆరోపణ

అహ్మదాబాద్, డిసెంబరు 16— గుజరాత్‌లో శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని ఎంచాయతీ ఎన్నికల ప్రచార సందర్భంలో కాంగ్రెసు కార్యకర్తలపై జనతా ప్రభుత్వ కార్యకర్తలు దాడులు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ హితేంద్ర దేశాయి ఆరోపించారు.

ఎన్నికల ప్రచారంలో ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలు హత్య చేయబడినారని మరి పెక్కుమంది గాయపడినారని ఆయన పత్రికలవారితో చెప్పారు

రాష్ట్రంలో అరాజకపరిస్థితి గురించి తాను కేంద్రప్రభుత్వంవద్దకి తీసుకొని వెళ్ళానని ఇటీవల ఇక్కడకు వచ్చిన కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ వి సి శుక్లాతో కూడా ఈ వివరాలు చర్చించామని శ్రీ దేశాయి చెప్పారు

గత ఆదివారంనాడు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ ఘనవిజయాలు సాధించినందువల్ల నిరాశచెందిన జనతాప్రభుత్వం దౌర్జన్య చర్యలకు పాల్పడుతున్నదని ఇప్పుడు స్పష్టమౌతున్నట్టు శ్రీ దేశాయి చెప్పారు

రాజకీయ కార్యకర్తలను "మీసా" క్రింద జనతాప్రభుత్వం అరెస్టు చేస్తున్నట్టు కూడా ఆయన ఆరోపించారు.

గత శనివారంనాడు కాంగ్రెసు నాయకుడు ఇబ్రహీం ఖురేషి హత్య వ్యక్తిగతమైన కక్షతో జరిగిందిగా పోలీసులు చిత్రిస్తున్నారని, అది "రాజకీయపరమైన హత్య" అని శ్రీ హితేంద్ర దేశాయి పేర్కొన్నారు.

ఖురేషి హత్యపై సి.బి.ఐ. దర్యాప్తు విజ్ఞప్తి

జామ్‌నగర్, డిసెంబరు 16—కాంగ్రెస్ నాయకుడు ఇబ్రహీం ఖురేషి హత్యపై సి. బి. ఐ. లేదా ఇతర కేంద్ర సంస్థ దర్యాప్తు జరపాలని కాంగ్రెసు ఎం. పి. శ్రీ మనూభాయి షా విజ్ఞప్తి చేశారు.

ఆయన నిన్న ఇక్కడి పత్రికలవారితో మాట్లాడుతూ కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులకు జనతాప్రభుత్వం కొమ్ముకాస్తోందని పార్లమెంటు పై విదుదల చేసింది అయన అన్నారు.

జనతాప్రభుత్వ దౌర్జన్య చర్యలకు దిగినప్పటికి జామ్‌నగర్ జిల్లా పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ మెజారిటీ సంపాదించగలదని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ఖండన

బరోడా, డిసెంబర్ 16— ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో సూరత్‌లో కాంగ్రెసు పార్టీ తన పరిస్థితిని మెరుగు పరచుకొన్నదని శ్రీ హితేంద్రదేశాయ్ చేసిన ప్రకటనను గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ త్రోసిపుచ్చారు.

బరోడా జిల్లాలో పంచాయతీ ఎన్నికల సందర్భంలో జరిగిన పెక్కు పథకాలలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఆరోగ్యం బాగా కోలుకున్న శ్రీ జయప్రకాశ్

బొంబాయి డిసెంబరు 16— ఇక్కడి జసోక్ ఆస్పత్రి నేటిఉదయం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం చాలా మెరుగా వున్నదని ఆయనచాలా ఉల్లాసంగా వున్నారని తెలిపింది.

శ్రీ జయప్రకాశ్ ఆరోగ్యం గురించి ఈ ఆస్పత్రి కడచిన మూడు వారాలుగా రోజూ రెండుసార్లు బులెటిన్‌లు విడుదల చేస్తున్నది. ఆయన ఆరోగ్యం "ఇప్పుడు చాలా మెరుగవడింది కాబట్టి" ఇకనుంచి మూడు రోజులకు ఒక బులెటిన్ విడుదలవుతుందని ఆస్పత్రి విడుదల చేసిన ప్రకటనలో వున్నది.

శ్రీ జయప్రకాశ్ కడచిన రాత్రి అంతా హాయిగా వున్నారు, హాయిగా నిద్రపోయినారు. నేటి ఉదయం భోజనం చేశారని కూడా ఆ ప్రకటనలో వున్నది.

అంతర్జాతీయ మహిళా సభ నిర్ణయాలు

సమితి ఆమోదం

న్యూయార్క్, డిసెంబరు 16—కడచిన వేసవిలో మెక్సికో సిటీలో అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా ప్రపంచ మహాసభ చేసిన తీర్మానాలతో సమితి జనరల్ అసెంబ్లీ నేడు ఏకీభవించి మహాసభ నిర్ణయించిన అవరణాత్మకమైన కార్యక్రమాలను ఆమోదించింది.

మహాసభ నివేదికను ఆ మోదించే తీర్మానానికి అనుకూలంగా 107, ప్రతికూలంగా ఒక దేశం ఓటు చేయగా 26 దేశాలు గైరుహాజరు అయినాయి.

రానున్న పది సంవత్సరాలను అంతర్జాతీయ మహిళా దశాబ్దంగా పాటించాలని మెక్సికో సభ నిర్ణయాల అమలును సమీక్షించడానికి 1980లో అంతర్జాతీయ సభ కూడా ఆ తీర్మానంలో వుంది.

తూర్పుటిమోర్ రాజధానిపై ఫైటిలిన్ సైన్యం దాడులు

మెల్‌బర్న్, డిసెంబరు 16—టిమోర్ రాజధాని డిలీపై మొన్న జరిపిన దాడిలో తమ సైన్యం 150 మంది "శత్రుసైనికులను" హతమార్చినట్టు తూర్పు టిమోర్‌లోని అతివాద స్వాతంత్ర్యోద్యమ సంస్థ ఫ్రెటిలిన్ ప్రకటించినట్టు నిన్న ఇక్కడి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సంస్థ ఉపాధ్యక్షుడు విక్టోలావ్‌లోబాలో సంతకం చేసిన ఆ సమాచారం డార్విన్ రేడియో సేవకులకు అందింది. ఆస్ట్రేలియా ఈస్ట్ టిమోర్ అడోసియేషన్ చైర్మన్ డాక్టరు బిల్ రాబర్ట్సు ఆ సమాచారాన్ని విలేకరులు అందజేశారు.

నవంబరు 28 వ తేదీన తూర్పు టిమోర్‌కు స్వాతంత్ర్యం లభించినట్టు ఫ్రెటిలిన్ సైన్యంప్రకటించింది. అయితే, డిలీ నగరాన్ని వదలివేసి డిసెంబరుఆరవ తేదీన ఇండోనేసియన్ దళాలు దాడి జరపనారంభించగల కొండలలోకి సైన్యం పారిపోయింది.

ప్రతిరోజు 40 నుంచి 50 మంది తూర్పు టిమోర్ పౌరులు అయిదు వారాలుగా ఆకలిచావుకు గురౌతున్నట్టు, శరణార్థులలో డిలినగరం దాదాపు పూర్తిగా దగ్ధమైపోయిందని, ఆస్పత్రిపైన కూడా శత్రువుల వర్షం కురిపించినట్టు ఆ పత్రికలో వుంది.

ఇండోనేసియాపై చర్యకు పోర్చుగల్ విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబరు 16— పోర్చుగీస్ టిమోర్‌లో విశుద్ధ లక్షల 50 వేల మంది ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొనడానికి అవకాశం కల్పిస్తూ ఇండోనేసియాపై భద్రతా సంఘం చర్య గైకొనాలని పోర్చుగల్ నిన్న విజ్ఞప్తి చేసింది.

భద్రతా సంఘం సమావేశంలో పోర్చుగీసు ప్రతినిధి జోస్ మాన్యువల్ గాల్వెజెస్ మాటాడుతూ ఇండోనేసియా దాడి జరిపినదృష్ట్యా టిమోర్ ప్రజలకు సహాయం చేయవలసిన విధి సమితికి కలదని అన్నారు.

జనవరి 21 నుంచి మార్చి 31 వరకు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 16— ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచరు ఉభయ సభల సంయుక్త సమావేశం జనవరి 21వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సమావేశంలో గవర్నర్ శ్రీ ఎన్. ఓబులరెడ్డి ప్రసంగిస్తారు.

జనవరి 21న ప్రారంభం కాగల బడ్జెట్ సమావేశం మార్చి 31 వ తేదీ వరకు జరగగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

ఈ సమావేశంలో ఇటీవల జారీచేసిన 20 అర్డినెన్సులు స్థానంలో బిల్లులను ప్రవేశపెట్టవలసి వుంటుంది. 70 రోజుల వాటు జరిగే ఈ సమావేశంలోనే సమగ్ర విద్యాబిల్లు, పంచాయతీరాజ్ సవరణ బిల్లు కూడా ప్రవేశపెట్టవచ్చు.

గోదావరి నదీజలాలపై 19వ తేదీన జరగనున్న రెండు సమావేశంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి 18 వ తేదీన ఢిల్లీ వెడుతున్నారు.

కాను ఢిల్లీలోవుండగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరపగలనని శ్రీ వెంగళరావు చెప్పారు.

గురుతేజ బహదూర్ స్మారక తపాలా బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 16— శిక్కుగురు పరంపరలో తొమ్మిదవవాడైన గురుతేజబహదూర్ స్మారక తపాలా బిళ్ళను రాష్ట్రపతి ఫక్రుద్దీన్ నేడు విడుదల చేశారు.

గురుతేజబహదూర్ త్రిశతవర్ధంతి నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్నది.

తేజబహదూర్ త్యాగం ప్రజలలో నైతిక, సమాజపరమైన జాగృతి తెచ్చిందని, ప్రజలలో దేశభక్తి, శౌర్య సాహసాలను కుదురుగొల్పినదని అన్నారు.

అంతర్జాతీయ సహకారంపై పారిస్ సభ ప్రారంభం

పారిస్, డిసెంబరు 16—అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై సభను ప్రెసిడెంట్ గిస్కార్డ్ డెయిస్టాంగ్ నేటిక్కడ ప్రారంభించారు.

ఈ సభ ఎన్నడో జరగవలసి వుంది. తరిగ్రాత్మకమైన ఈ సభ ప్రపంచంలోని సంపన్న దేశాలు, వర్ధమాన దేశాల మధ్య 3వ ఎమ్మెల్యేలు కల్పించే స్థాయికి దిగజారిపోవాడన్న హెచ్చరికలు వస్తున్న దశలో ఈ సభను ఆయన ప్రారంభించారు.

ప్రారంభ సమావేశంలో విధాన ప్రకటనలు చేయడానికి 27 ప్రతినిధివర్గాలు ఉన్నాయి కాగలవు. అమెరికా విదేశ వ్యవహారాల మంత్రి కిసింజర్ కూడా హాజరైనాడు. ఈ సమావేశం సంవత్సరం పైగా కొనసాగుతుందని అంచనా.

మంత్రుల స్థాయిలో ప్రారంభ సమావేశం రెండు మూడు రోజులపాటు కొనసాగుతుంది.

మంత్రుల చేత రైల్వేబోర్డు ఆఫీసు ఆకస్మిక తనిఖీ

న్యూఢిల్లీ, డిసెంబరు 16— రైల్వేశాఖ స్టేట్ మంత్రి మహ్మద్ షఫీ ఖురేషి, ఉపమంత్రి శ్రీ ఖుటాసింగ్ నేడు రైల్వే బోర్డు ఆఫీసును ఆకస్మికంగా తోసిన విరామ సమయం తరువాత ఉద్యోగుల హాజరు ఎలావున్నది పరిశీలించే నిమిత్తం తనిఖీ చేశారు.

రైల్ భవన్ గేట్లు మూసివేసి మంత్రులు స్వయంగా తనిఖీ ప్రారంభించారు.

ఉద్యోగుల హాజరువల్ల మంత్రులు సంతృప్తి చెందారు. ఇంతవరకు హాజరుపట్టీలేని గుడులకు హాజరుపట్టీ పెట్టవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు.

ఉపఖండం దేశాలతో సత్సంబంధాలకు కృషి

బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ సయీమ్ ఉద్ఘాటన

ఢాకా, డిసెంబరు 16— ఇతర దేశాలతో ముఖ్యంగా ఉపఖండంలోని దేశాలతో తమకు ప్రస్తుతంగల సంబంధాలను పటిష్టం చేసుకొనడానికి తన ప్రభుత్వం కృషి కొనసాగించగలదని బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ ఎ. ఎం. సయీమ్ పునరుద్ఘాటించారు.

బంగ్లాదేశ్ నాల్గవ వార్షికోత్సవం సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయంలో ఇప్పటికే తన ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించినట్టు చెప్పారు.

బంగ్లాదేశ్ విమోచన పోరాటంలో అమరులయినవారికి ఆయన జోహార్లు అర్పించారు. స్వాతంత్ర్యయోధుల పునరావాసానికి తగు చర్యలు గైకొనవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు కూడా ఆయన చెప్పారు.

తన ప్రభుత్వానికి రాజకీయాలతో సంబంధంలేదని, ఇది తాత్కాలికమైనదే నని ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలు, క్రమశిక్షణ నెలకొల్పడమే తన ప్రభుత్వం ధ్యేయమని ప్రెసిడెంట్ సయీమ్ వివరించారు.

స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన తర్వాత ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అధికారాన్ని బదిలీ చేయగలమని సయీమ్ పేర్కొన్నారు.

లక్రమంగా అట్టిపెట్టుకున్న అయుధాల స్వాధీనానికి పెద్దఎత్తున ఉద్యమాన్ని ప్రారంభించినట్టు ప్రెసిడెంట్ సయీమ్ తెలియచేశారు.

దేశంలో శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచడానికి దేశాన్ని ఏడు సైనిక మండలాలుగా విభజించినట్టు ఆయన ఎవరించారు.

బంగ్లాదేశ్ అధినివేదనాన్ని అవలంబిస్తుందని ఆయన చెప్పారు. తృతీయ ప్రపంచం దేశాల ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించగలమని ఆయన చెప్పారు.

అరబ్‌ల న్యాయమైన పోరాటానికి తమ పూర్తిమద్దతు వుండగలదని ప్రెసిడెంట్ సయీమ్ పేర్కొన్నారు.

"ఉద్యోగమే రద్దు అయినప్పుడు ఉద్యోగికి రాజ్యాంగరక్షణ లభించదు": సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, డిసెంబరు 16— ప్రభుత్వ సర్వీసులో పోస్టును "సదభిప్రాయంతో" రద్దుచేసిన ఫలితంగా ఆ పోస్టులో వున్న వ్యక్తి ఉద్యోగం రద్దు అయినప్పుడు అతనికి రాజ్యాంగంలోని 311వ సూత్రం రక్షణ లభించదు.

311 వ సూత్రం మేరకు తప్పు పద్ధతిలో ఉద్యోగిని బరతరఫ్ చేయడం లేదా ప్రభుత్వోద్యోగిని సర్వీసు నుంచి తొలగించడం జరిగితే రక్షణ లభిస్తుంది.

పంజాబ్, హరియానా హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీలుకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు చెప్పింది.

"ఒక పోస్టును వుంచడమా లేక, రద్దుపర్చడమా అన్నది ప్రభుత్వం నిర్ణయించవలసిన అంశం. ప్రభుత్వం సదభిప్రాయంతో అట్టి నిర్ణయం గైకొనిన పక్షంలో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వమే రద్దు పర్చనక్కరలేదు.

"ప్రభుత్వం గైకొన్న నిర్ణయంలోని అంగీకారాన్ని ప్రశ్నించి, ఒకపోస్టును రద్దు పర్చడమా, పర్చకపోవడమా అన్న అంశంపై ప్రభుత్వ నిర్ణయానికి బదులు తన నిర్ణయాన్ని చెప్పే అవకాశం కోర్టుకు లేదు." అని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

ఒక ఉద్యోగిని సర్వీసునుంచి తొలగించడానికే పోస్టు రద్దు గావించబడినట్టు నిరూపించబడితే అప్పుడు రద్దుచేస్తూ గైకొన్న నిర్ణయాన్ని కొట్టివేయవచ్చునని కూడా కోర్టు అభిప్రాయపడింది.

ఇంధనాల ఉత్పత్తిలో సాంకేతిక సహకారం

ఇండియా, ఫ్రాన్స్‌ల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16— విద్యుచ్ఛక్తి, బొగ్గు, సాంప్రదాయేతర ఇంధనోత్పత్తి రంగాలలో విశాల ప్రాతిపదికపై సాంకేతిక సహకారం అందజేసుకునేవిషయాలపై ఇండియా ఫ్రాన్సు నేడు చర్చలు జరిపాయి

ఫోను నెం 82-293

ఆంధ్రప్రదేశ్ బెల్లం-చెఱకు ఉత్పత్తిదారుల మహాసభ

ఆహ్వాన సంఘం

మంగళగిరి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ

మంగళగిరి — గుంటూరుజిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో 3 లక్షల 79 వేల యకరములు చెఱకు నాటి 116 లక్షల చెఱకు తయారుచేసి 20 వందదార ఫ్యాక్టరీలకు 85 లక్షల టన్నుల చెఱకును, 120 ఖండసారి ఫ్యాక్టరీలకు 8 లక్షల టన్నుల చెఱకును బెల్లం తయారీకి 60 లక్షల టన్నుల చెఱకును వినియోగించగా మిగిలిన 10 లక్షల టన్నుల చెఱకును విత్తనమునకు తదితర ఉపయోగములకు రైతాంగము అందించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతాంగము ఉత్పత్తిచేయుచున్న చెఱకునుండి పరిశ్రమలు ప్రభుత్వము వారికి 1974-75 సంలోనే ఎక్సైజు డ్యూటీ క్రింద మూడు కోట్ల రూపాయలు లభించినవి.

నిత్యము ప్రజలందరికా కావలసిన వందదార, బెల్లం తయారుచేయుచున్న రైతాంగం వందదార మిల్లుల యజమానుల బెల్లము గుత్త వ్యాపారస్తుల దోపిడీకి గురికావడమేగాక, ప్రభుత్వంవారు విధించిన వాణిజ్య పంట పన్ను, బెల్లం ఉత్పత్తిదారు (రైతు) మొదటి అమ్మకందారు క్రింద పరిగణింపబడి మాటికి రు. 8/-లు అమ్మకం పన్ను చెల్లించుటతో చెఱకు ఉత్పత్తిదారుల సమస్యలు జటిలముగా తయారయినవి

బెల్లము-చెఱకు ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారము కొరకు విడి విడిగా, గ్రూపులుగా ఎన్నో ప్రయత్నములు జరిపియుంటిమి ప్రభుత్వము వారికి సమగ్ర దృక్పథము కల్గించుటకుగాను రాష్ట్రవ్యాపితముగా బెల్లము-చెఱకు ఉత్పత్తిదారులను సమీకరించి తే 22-12-75 న మంగళగిరిలోని కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో ఎగలు గం. 12 నుండి మహాసభ జరుపుకొనుటకు నిర్ణయించడమైనది. ఈ మహాసభలో పాల్గొనుటకు ఈ క్రింది పెద్దలు అమోదించియున్నారు.

గౌ॥ శ్రీ పిడతల రంగారెడ్డి (ఆర్థిక శాఖామాత్యులు)
గౌ॥ శ్రీ జె. చొక్కారావు (వ్యవసాయ శాఖామాత్యులు)
గౌ॥ శ్రీ చనమోలు వెంకటరావు (రహదారులు శాఖామాత్యులు)
శ్రీ వై. వి. కృష్ణారావు M. L. C.
(అధ్యక్షులు, రాష్ట్ర రైతుసంఘం)
శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ M. L. A.
(శాసనసభ ప్రతిపక్ష నాయకులు)
శ్రీ కాసు వెంగళరెడ్డి (చైర్మన్, జిల్లా పరిషత్తు, గుంటూరు)
శ్రీ యడ్లపాటి వెంకటరావు M. L. A. గుంటూరు జిల్లా
శ్రీ సి. రాజగోపాలనాయుడు M. L. C. చిత్తూరు జిల్లా
శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి M. P. నిజామాబాద్ జిల్లా
శ్రీ వంకా సత్యనారాయణ M. L. A. ప॥ గో॥ జిల్లా
శ్రీ మందపాటి నాగిరెడ్డి M. L. A. గుంటూరు జిల్లా
శ్రీ పెంటకోట వెంకటరమణ M. L. A. విశాఖ జిల్లా
శ్రీ కోడుగంటి గోవిందరావు విశాఖపట్టణం

వీరుగాక ఇంకా అనేకమంది పెద్దలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను, చెఱకుపంట కాష్తజ్ఞులను ఆహ్వానిందాము. ఈ మహాసభకు రాష్ట్రములోని బెల్లం-చెఱకు ఉత్పత్తిదారు లందరూ హాజరై మహాసభను విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము.

అభివందనములతో
ఆహ్వానసంఘం
ఆంధ్రప్రదేశ్ బెల్లం-చెఱకు ఉత్పత్తిదారుల మహాసభ
మంగళగిరి-గుంటూరు జిల్లా.

1975 డిసెంబరు 17 బుధవారం	1975 డిసెంబరు 18 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ తదుర్దశి రా॥ 8-14 రోహిణి రా॥ 8-22 వర్జ్యం: రా॥ 7 02 నుంచి 8-42 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ పూర్ణిమ: రా॥ 8 11 మృగశిర: రా॥ 8-43 వర్జ్యం: ఉ॥ 10-03 నుంచి 11-40 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ముఖ్యమంత్రి హామీ

భారీ పరిశ్రమలకు సంబంధించినంతవరకు ఆంధ్రప్రదేశ్‌కు గతంలో కొంత అన్యాయం జరిగింది. మిగిలిన రాష్ట్రాలలో కంటె ఆలస్యంగా ఈ రాష్ట్రంలో భారీ పరిశ్రమలు ప్రారంభం కావడం, ఇప్పుడైనా పెక్కు ఇతర రాష్ట్రాలతో పోల్చితే భారీ పరిశ్రమలు తక్కువగా వుండడం ముఖ్యంగా పేర్కొనదగిన విషయం.

మనం కోరిన పరిశ్రమలు కొన్ని అసలు రాకపోవడం, కొన్ని ఇక రావేమో నన్న ఆందోళన కలగడం, వచ్చిన వాటిలో కొన్ని చీలిపోయి సగంసగం రావడం జరిగింది. ఈ కారణంవలనే కొత్తగా ఏ పరిశ్రమ విషయమై వాగ్దానాలు జరిగినా, శంకుస్థాపనలు జరిగినా రాష్ట్ర ప్రజలు అనుమానగ్రస్తులు కావడం కూడా పరిపాటి అయింది. ఈ వాగ్దానాలు ఎప్పటికి ఫలించగలవు, ఈ శంకుస్థాపనలు ఎప్పటికి ప్రారంభోత్సవాలుగా ఫలించగలవు — అన్న సందేహాలు కొడమూపుతున్నాయి. దీనికితోడు ఏటి విషయమై ఏవేవో పదంతులు వ్యాపించడం కూడా తరచుగా జరుగుతున్నది. ఇందుకు విజయవాడ థర్మల్ స్టేషన్, బీబీనగర్ — నిడుదవోలు రైలుమార్గం మొదలైనవి కొన్ని ఉదాహరణలు.

కొత్తగా పదంతులు బయలుదేరిన రెండు పరిశ్రమలు — మంగళగిరి లెదర్ — ట్యూబుల ఫ్యాక్టరీ, కాకినాడ ఎరువుల కర్మాగారం మంగళగిరి ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇప్పటిలో ఆటంకాలు లేవని, కాకినాడ కర్మాగారాన్ని ఇప్పట్లో తరలించమన్నారని పదంతులు వ్యాపిస్తున్నాయి.

కాకినాడ మధ్యపరిశ్రమల జిల్లాలో భారీ పరిశ్రమగా చెప్పుకోదగినది ఒక్కటైనా లేదు. ఎక్కువగా హైదరాబాదువద్ద, విశాఖపట్టణంవద్ద అవి కేంద్రీకృతం అవుతున్నాయి. అందువల్ల మంగళగిరివద్ద ఒక పెద్ద ఫ్యాక్టరీ రానున్నదనడంతో ఈ ప్రాంతం ప్రజలు ఎంతో సంతోషించడం జరిగింది. అయితే ఈ ఫ్యాక్టరీ ఆలోచన వచ్చినా, ఈ సంవత్సరంలోనే ఇక తడుకు కొంత పని ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌తో రోడ్డు రవాణాసంస్థ భాగస్వామినిగా చేరడం, బ్రిటన్‌లోని దనిలప్ కంపెనీనుంచి సాంకేతిక సహకారానికి ఏర్పాట్లు చేసుకొనడం జరిగింది. ఇందుకోసం అవసరమైన 30 లక్షల రూపాయల విదేశీమారక ద్రవ్యాన్ని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

ఇంత జరిగిన తర్వాత భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకి మనం కోరిన ఇరవై కోట రూపాయల ఋణాన్ని అందజేయడానికి సుముఖంగా లేదన్న వార్త నిరుత్సాహం కలిగించింది. దేశంలో ఒకప్పుడు పైర్లకు, ట్యూబులకు కొరతవున్నా, ఇప్పుడు పరిస్థితి మారిందని, పెట్రోల్ కొరత దృష్ట్యా వీటికి గిరాకీ తగ్గినందువల్ల, కొత్తగా స్థాపించిన ఒక ఫ్యాక్టరీ నష్టంతో నడుస్తున్నందువల్ల ఇకపై ఈ ఫ్యాక్టరీల అవసరం లేదని, ఇప్పుడున్న వాటినే విస్తరించి, వాటి ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం మంచిదని భావిస్తున్నట్టు తెలియవచ్చింది. ఇది రాష్ట్ర ప్రజలలో ఎరుత్సాహం కలిగించింది

కొంతకాలంగా మంగళగిరి ఫ్యాక్టరీ విషయంలో కేంద్రంలో తీవ్ర కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మొన్న ఈ పదంతులను ఖండించడం హర్షించదగు విషయం టైర్లు, ట్యూబుల ఫ్యాక్టరీ నిర్మాణం యథావిధిగా జరుగుతుందని ఆయన ప్రకటించారు ఇదేవిధంగా కాకినాడ ఎరువుల కర్మాగారం విషయమై పదంతిని కూడా ఆయన ఖండించడం, దాని స్థాపనకు మన రాష్ట్రానికే లైసెన్సు వచ్చినందున దాని తరలింపు జరగబోదని ప్రకటించడం కూడా సంతోషం కలిగించగల విషయం.

అయితే, నిప్పులేనిదే పొగరాదన్నట్టు, ఏంలో కొంత నిజం లేనిదే, ఏదో ఆధారం లేనిదే పదంతులు రావన్న భయాందోళనలు రాష్ట్ర ప్రజలలో మిగలవచ్చు దీనికి విరుగుడు రాష్ట్ర ప్రభుత్వం. ప్రత్యేకించి ముఖ్యమంత్రి ఈరెండు కర్మాగారాల విషయంలో ఇతోధికమైన శ్రద్ధాసక్తులతో కృషిచేయడమే ఇంతేకాగ, వీటి నిర్మాణపు కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించడం కూడా ప్రజలకు ఊరట కలిగించగలదు

సంగ్రహ వార్తలు

గుటార్ గులేయుకు 13 సంవత్సరాల శిక్ష

డ్యుసెల్‌డోర్ఫ్ డిసెంబరు 16— మాజీ చాన్సెలర్ విల్లీ బ్రాన్ట్‌కు పూర్వపు పత్రికాధిపతుడు గుటార్ గులేయ్ దేశద్రోహి వేరం చేసినట్టు ఇక్కడ ఒక న్యాయస్థానం నిర్ణయించి, అతనికి 13 సంవత్సరాల జైలుశిక్ష విధించింది.

అతని వయస్సు 48 సంవత్సరాలు. అతనిపై అభియోగం నిరూపణ అయి నెలలు జరిగింది. జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ తరపున అతడు గూఢచారిగా పనిచేసినట్లు నిరూపణలో తేలింది.

గులేయ్ అరెస్టు కారణంగా కిందటి సంవత్సరం మేలో ఛాన్సలర్ పదవికి హెర్బర్ట్ వాజ్‌నామా చేశారు.

ఢిల్లీ యూనివర్శిటీలో ఫాసిజంపై గోష్ఠి

న్యూఢిల్లీ, డిసెంబరు 16— దేశంలో విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయవలసిన అవసరాలకనుగుణంగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా చెప్పారు. ఢిల్లీ యూనివర్శిటీలో ఫాసిజంపై జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రజలకు తగు విద్యగరపక పోవడం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాగలదని ఆయన అన్నారు.

32 వేల మంది టిక్కెట్టు లేని ప్రయాణీకుల పట్టివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 16— డిసెంబరు 7వ తేదితో ముగిసిన వారంలో టిక్కెట్టులేకుండా ప్రయాణం చేస్తున్న 32 వేలమంది రైల్వే ప్రయాణీకులను పట్టుకోవడం జరిగిందని రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి పార్లమెంటుకు చెప్పారు.

ఈ సందర్భంలో వారి నుంచి 4.5 లక్షల రూపాయల జరిమానా వసూలు చేసినట్టు కూడా ఆయన తెలియజేశారు.

ఒరిస్సాలో పేదలకు న్యాయసహాయం

భువనేశ్వర్, డిసెంబరు 16— ఒరిస్సాలో పేదలకు న్యాయ సహాయంకలుగజేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిన్న నిర్ణయించింది. కొంతకాలం క్రితం ఈ పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీమతి నందిని సత్పథి నుండించారు.

ప్రధాని భుట్టో శ్రీలంక పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 16— పాకిస్తాన్ ప్రధాని భుట్టో శ్రీలంకలో పర్యటించడం పాటు అతిథిగౌరవ్య ఏర్పాటుచేయడానికి నేడు కొలంబో వెళ్ళినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకేతో భుట్టో రేపు చర్చలు ప్రారంభిస్తారు.

అమెరికాకు టాంజానియా సవాల్

దారుస్సలామ్, డిసెంబర్ 16 — తూర్పు ఆఫ్రికన్ దేశంలో క్యూబా సైనికులు వున్నట్టు చేసిన ఆరోపణను రుజువు చేయవలసిందిగా అమెరికాకు టాంజానియా ప్రభుత్వం సవాల్ చేసింది.

కొత్త యూనివర్శిటీల స్థాపనలో సాధకబాధకాలు

కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ ఈ మధ్య విశాఖపట్టణంలో మాట్లాడుతూ జాతీయాభివృద్ధికి అత్యవసరమైతేనే తప్ప కొత్త విశ్వవిద్యాలయాలను స్థాపించరాదని కేంద్రం ఆలోచిస్తున్నదని చెప్పారు గుంటూరు పరంగల్లు పట్టణాలలోవున్న పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను విశ్వవిద్యాలయాల స్థాయికి పెంచడం విషయంలో యు జి సి నిపుణుల సంఘం ఇచ్చిన రిపోర్టు పరిశీలనలో వున్నదని తెలియజేశారు ఈ సందర్భంలో మన రాష్ట్రంలోవున్న ఉన్నత విద్యా సౌకర్యాలు ఇంకా కొత్త విశ్వవిద్యాలయాలు స్థాపించడానికి తగిన కారణాలు సదుపాయాలు వున్నాయాలేవా అన్న విషయమై జాగ్రత్తగా పరిశీలించవలసివుంది

మన రాష్ట్రంలో ఇప్పుడు మూడు ప్రాంతాలలోను మూడు విశ్వవిద్యాలయాలు మూడు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలు వున్నాయి ఇవికాక వ్యవసాయ విశ్వవిద్యాలయం, వాంగేశిక విశ్వవిద్యాలయం కూడా వున్నాయి. పట్టుగ్రామీణ అనుసరించి హైదరాబాదులో కేంద్ర విశ్వవిద్యాలయం కూడా ఈ సంవత్సరంనుంచే పనిచేయడం ప్రారంభించింది రాజమండ్రి ఏలూరు గుడివాడ, బందరు, భీమవరం గుంటూరు రామచంద్రపురం మొదలైన కొన్ని పట్టణాలలోని అనుబంధ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.

ఇవి ఇలా వుండగా, గుంటూరు, వరంగల్ పట్టణాలలో వున్న పి. జి. సెంటర్లను సంపూర్ణ ప్రత్యేక విశ్వవిద్యాలయాలుగా అభివృద్ధి చేయాలనే దాలా కాలంగా ఆందోళన జరుగుతూ వస్తున్నది. ప్రాంతీయపుప్రతిపత్తులవల్లనే తేనేమి, రాజకీయ కారణాలవల్ల నైతేనేమి ప్రభుత్వం కూడా వాటిని విశ్వవిద్యాలయాల స్థాయికి పెంచాలనే నిర్ణయానికి వచ్చి, యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ అనుమతిని కోరింది. తన్నుక అనుమతి లభిస్తుందనే విశ్వాసంతో గుంటూరు, విజయవాడలవర్య కొత్త యూనివర్శిటీకి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేయడం కూడా జరిగింది.

కాని, దాలకాలం క్రితమే యు.జి.సి. కొత్త విశ్వవిద్యాలయాల స్థాపన కొంత కాలంపాటు ఆగడం మంచిదన్న నిర్ణయానికి వచ్చింది. అయితే, రాష్ట్రప్రభుత్వాల వత్తిడికి తట్టుకోలేక అయిష్టంగానే కొన్ని చోట్ల కొత్త విశ్వవిద్యాలయాల స్థాపనకు అంగీకరించింది. కాని, మన రాష్ట్ర ప్రభుత్వం కోరిక ప్రకారం ఇప్పుడున్న ఏ జి. కేంద్రాలను విశ్వవిద్యాలయాల స్థాయికి పెంచడం అవసరమా కాదా అని పరిశీలించేందుకు ప్రొఫెసర్ ఎస్. గోపాల్ అధ్యక్షతన ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది, పదమగ్గురు సభ్యులతో కూడిన ఆ సంఘం రాష్ట్ర మంత్రులా పర్యటించి తయారుచేసిన నివేదికలోని కొన్ని ముఖ్య విషయాలు గమనించదగినవి

మొట్టమొదటగా ఇప్పుడున్న ఏ జి సెంటర్లను పటిష్టం చేయడమే మంచిదని వాటిని విశ్వవిద్యాలయాలుగా మార్చవలసిన కారణాలు కాని, సదుపాయాలు కాని లేవని ఆ సంఘం భావిస్తూ ఇంకా విశ్వవిద్యాలయాలు స్థాపించడం విషయంలో తొందరపాటు ఎంత మాత్రం తగదని హెచ్చరించింది ఇప్పుడున్న యూనివర్శిటీలకే ప్రభుత్వం గ్రాంట్లక్రింద దాలా ఇవ్వవలసివుంది. ఆంధ్ర యూనివర్శిటీ వెనకటే మొన్న 53 లక్షల మేరకు లోటు బడ్జెట్టును ప్రతిపాదించారు మిగతా రెండు యూనివర్శిటీల పరిస్థితి ఇంతకంటె ఎంత మాత్రం మెరుగ్గా లేదు. ఇటువంటి పరిస్థితులలో ఇంకా కొన్ని విశ్వవిద్యాలయాలు స్థాపించాలనుకోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిన విషయం పేరు మార్చడం మినహా ఇంకెటువంటి కొత్త సదుపాయాలు ఈ విశ్వవిద్యాలయాలకు కలుగజేయలేని స్థితిలో వున్న మన

మన విద్యారంగం

ఆర్థిక పరిస్థితిని ఎదిగినవారు ఈ ప్రతిపాదన కేవలం మరొక రెండువైస్ ఛాన్సలర్లను నియమించడమే తప్ప యితరత్రా ప్రయోజనం సాధించలేదేమోనని భావించడంలో తప్పు లేకపోతేదేమో!

ఒక్కటక్కడ మన రాష్ట్రం విద్యారంగంలో, అందులోను ముఖ్యంగా ఉన్నత విద్యలో మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఎంతగానో వెనుకబడి వుందని చెబుతూనే యు జి సి. నిపుణుల సంఘం కొంతకాలంవరకు కొత్త విశ్వవిద్యాలయాల మాట తలపెట్టవద్దని సూచించిందంటే కొంత శ్రద్ధగా ఆలోచించవలసిన విషయమే. 1971 సంవత్సరం జనాభా లెక్కలప్రకారం మన రాష్ట్ర జనాభా 4.35 కోట్లు. దేశంలో జనరాష్ట్రాలు నూటికి 30 మందివుంటే మన రాష్ట్రంలో 24 57 మాత్రమే. దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న వారు వెయ్యిమందికి ఆరుగురయితే, మన రాష్ట్రంలో నలుగురు మాత్రమే. దేశంమొత్తంమీద సగటున పదిలక్షల జనాభాకు 250 మంది చొప్పున పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు వుంటే మన రాష్ట్రంలో పదిలక్షలమందికి 110 మందిమాత్రమే హాజరవుతున్నారు. అదేవిధంగా పరిశోధన చేస్తున్నవారు దేశంలో 22 మంది, రాష్ట్రంలో 18 మంది పరగుపనవున్నారు.

ఏటి పంగతి ఇలావుంటే కొఠారి కమిషన్ నిర్ధారణసారం 10+2+3 పద్ధతి విద్యాబోధన ప్రవేశపెట్టడంతో మన రాష్ట్రంలో ఇంటర్మీడియట్ కోర్సుల ప్రారంభించారు, దాని నిర్వహణకై ఇంటర్మీడియట్ బోర్డును స్థాపించారు. ఈ బోర్డువారి పిలుపు నిర్ణయించడం, పరీక్షలు నిర్వహించి, పట్టివిశెట్లు ఇవ్వడంవరకు మాత్రమే పరిమితమయింది ప్రీయూనివర్శిటీ స్థానంలో ఇంటర్మీడియట్ ప్రవేశపెట్టడంతో అంతబుమందు యూనివర్శిటీలకున్న ఎని వగా వికి సగం ఇంటర్మీడియట్ బోర్డుకువచ్చివెళ్ళడం జరిగింది దీనివల్ల యూనివర్శిటీలకు దాదాపు తగ్గి అన్ని యూనివర్శిటీలు ఆర్థికంగా దాలా యిబ్బందులలో పడ్డాయి సుమారు 800 జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియట్ తరగతుల నిర్వహణకు ప్రారంభించాయి ఇప్పటికీ అన్ని డిగ్రీ కళాశాలలోను ఇంటర్మీడియట్ తరగతులు నడుపుతున్నారు ఇది ఇలాగే కొనసాగుతుందా? లేకపోతే కేవలం ప్రత్యేకమైన జూనియర్ కళాశాలలోనే ఇవి నడపబడతాయా? లేక కొన్ని హైస్కూళ్ళను ఇంటర్మీడియట్‌ను చేర్చుతారా అన్న విషయం ఇంతవరకు నిర్ధుష్టంగా తేలలేదు ఈ విషయమై ఏ నిర్ణయం ఇంతవరకు తీసుకోకపోవడంతో దాలా వ్యయం అధికం పెరిగిపోవడం రెండు రకాలైన ఇంటర్మీడియట్ విద్యార్థులు తయారుకావడంవంటి అనేకమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి

మన రాష్ట్రంలో సింగిల్ ఫ్యాకల్టీ''-అంటే వ్యవసాయం ఇంజనీరింగు వంటి వాటితో ఏర్పడిన విశ్వవిద్యాలయాలు రెండు పనిచేస్తున్నాయి. మొదట్లో ఇటువంటి వాటికి అనుమతి నిచ్చినా, తదుపరి ఇంక వేటికీ అనుమతి ఇవ్వకపోగా, వీటిని కూడా "మల్టి ఫ్యాకల్టీ"లుగా అంటే, మిగతా శాఖలన్నిటినికూడా చేర్చి, మార్చమని సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది. మనరాష్ట్రంలోని పెక్కులాతికర్ యూనివర్శిటీని తదనుగుణంగా మార్చవలికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వైస్ ఛాన్సలర్ ఎం. వి. రాజగోపాల్ తెలియజేశారు. అంటే ఇప్పుడున్న యూనివర్శిటీల వంటిదే మరొకటి రాబోతున్న దన్నమాట.

అయితేవ వందవస్సు ప్రణాళికలో మనరాష్ట్రం విద్యాభివృద్ధికి కేటాయించింది వంద కోట్లు అందులోను ఉన్నత విద్యాభివృద్ధికి. అంటే మూడు విశ్వవిద్యాలయాలకు, మూడు పి. జి సెంటర్లకు. 198 డిగ్రీ కళాశాలలకు పది కోట్లు మాత్రమే కేటాయించింది. మన రాష్ట్రం విద్యలో ఎంతగానో వెనుకబడివున్నా, ఇంకా ఎంతగానో చేయవలసివున్నప్పటికీ. మన కేంద్ర మంత్రి చెప్పినట్టు ప్రాథమిక విద్యకు, సాంకేతిక విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వవలసినఅవసరం వుండడంలేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి వున్న పదుపాయాలను పద్ధతిగా యోగం జేయడం మినహా ఇతర ప్రయత్నాలు చేపట్టడం కుంగ్రాలను, పరిశోధనలను సమన్వయం చేయవలసిన అవసరం ఈ పరిశీలనలో వుంటాయి. చిన్న ఉక్కు ఫ్యాక్టరీలలో ఒక్కొక్క దాని ఆర్థిక స్థోమతలు కూడా ఈసలహా సంస్థలు పరిశీలిస్తాయి

కేంద్రమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ ఈ సలహా సంస్థలు నాలుగు నెలల వ్యవధిలో ప్రధానంగా చిన్నఉక్కు ఫ్యాక్టరీలు ఇప్పటివలె (మైల్డ్ స్టీల్) మెరక ఉక్కు కాకుండా. అల్లాయిస్ ప్రత్యేకరకం ఉక్కును ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే పద్ధతులను ప్రభుత్వానికి సూచిస్తుందని అన్నారు.

బొంబాయి తీరంలో సహజవాయువు లభించే అవకాశాలు

బొంబాయి తీర సముద్రంలో సహజ వాయువు గణనీయంగా లభిస్తుందన్న ఆశాభావంతో ప్రభుత్వం వున్నదని శ్రీ యాదవ్ చెప్పారు

ఉక్కు పరిశ్రమ విస్తరణకు 25 సంవత్సరాల పథకం

కేంద్రమంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16— దేశంలో ఉక్కు పరిశ్రమ లభివృద్ధిలో విస్తరించడానికి ఉపయోగపడే 25 సంవత్సరాల పథకాన్ని భారత ఉక్కు సంస్థ (స్టీల్ అథారిటీ) తయారు చేస్తున్నది.

ఈ పథకం వచ్చేసంవత్సరం ప్రారంభంలో అరాడు అవుతుందని కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు ఇక్కడ చెప్పారు.

స్టీల్‌బర్నెస్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో వార్షిక సర్వసభ్య సమావేశానికి కేంద్రమంత్రి ప్రారంభోత్సవంచేస్తూ. ఉక్కు పరిశ్రమలో అభివృద్ధిలో సూతనాధ్యాయం ప్రారంభమైందని, ఏ ప్రమాణాలప్రకారం చూచినా ప్రోత్సాహం కలిగించే పద్ధతిలో సమగ్ర ఉక్కు ఫ్యాక్టరీలు ఇప్పుడు ఎదిచేస్తున్నాయని చెప్పారు. ఇప్పుడున్న ఫ్యాక్టరీలలో అధికంగా ఉక్కు ఉత్పత్తి అవుతున్నది. వాటి ఉత్పాదన శక్తిసంతతిని ఉపయోగించడానికే గాక, వాటి భావ్యతాన్ని పెంచడం గురించికూడా వీలయినంతగా శ్రద్ధ వహించడం జరుగుతున్నదని ఆయన వివరించాడు.

చిన్న ఉక్కు కర్మాగారాల పాత్ర పంగతిని ఆయన వివరించి. దేశంలో ఉక్కును అధికంగా త్వరగా ఉపయోగించే విషయంలో అవి నిర్వహించవలసిన ముఖ్యమైన, ప్రయోజనకరమైన పాత్ర కలదన్న విశ్వాసం ప్రభుత్వానికి కలిగిందని పేర్కొన్నారు.

ఈ అసోసియేషన్ చైర్మన్ శ్రీ అషీష్‌మైత్రా వివరించిన దేశంలోని చిన్న ఉక్కు ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న సమస్యల పంగతిని కేంద్రమంత్రి ప్రస్తావించి వాటిని పక్కదిద్ది. ఆ ఫ్యాక్టరీలు బాగా పాటిగా పనిచేయడానికి ఉపయోగపడే సూచనలు చేయడానికి రెండు సలహా సంస్థలనునియమించాలని తమ మంత్రిత్వశాఖ నియమించింది అన్నారు. చిన్న ఉక్కు ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో ఈ సంస్థలు తెలుసుకుని గుర్తించి, ఆ తర్వాత వాటినివరిష్కరించే ఉపాయాలను సూచించాలి. ఆ సలహాసంస్థలు ఇవి: ప్రభుత్వరంగంలోని మెకల్టికర్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్సు, దుర్గాపూర్ అండ్ కంపెనీ.

అయితే ఫ్యాక్టరీలలోవున్న సాంకేతిక లోపాలు, యంత్రాలను, పరికరాలను సమన్వయం చేయవలసిన అవసరం ఈ పరిశీలనలో వుంటాయి. చిన్న ఉక్కు ఫ్యాక్టరీలలో ఒక్కొక్క దాని ఆర్థిక స్థోమతలు కూడా ఈసలహా సంస్థలు పరిశీలిస్తాయి

కేంద్రమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ ఈ సలహా సంస్థలు నాలుగు నెలల వ్యవధిలో ప్రధానంగా చిన్నఉక్కు ఫ్యాక్టరీలు ఇప్పటివలె (మైల్డ్ స్టీల్) మెరక ఉక్కు కాకుండా. అల్లాయిస్ ప్రత్యేకరకం ఉక్కును ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే పద్ధతులను ప్రభుత్వానికి సూచిస్తుందని అన్నారు.

బొంబాయి తీరంలో సహజవాయువు లభించే అవకాశాలు

బొంబాయి తీర సముద్రంలో సహజ వాయువు గణనీయంగా లభిస్తుందన్న ఆశాభావంతో ప్రభుత్వం వున్నదని శ్రీ యాదవ్ చెప్పారు

అమెరికన్ నీగ్రోలకంటె హీనమైన భారతీయ మహిళల పరిస్థితి

బొంబాయి, డిసెంబరు 16 — అమెరికాలో నీగ్రోలన్న భారతీయ మహిళలు మొత్తంమీద అణచి వేత పద్ధతులకు, నియంత్రణలకు గురవుతున్నారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం ముగియకుండా వస్తున్నా కూడా ఈ పరిస్థితి కొనసాగుతున్నదని డాక్టర్ రస్మీ మయూరీ అన్నారు.

డాక్టరు రస్మీమయూర్ పట్టణ ప్రాంతాల ఆదార వ్యవహారాల అధ్యయన కేంద్రం అధిపతిగా పనిచేస్తున్నారు.

మహిళా విశ్వవిద్యాలయంలో 'సమచిత స్థానంకోసం ప్రయత్నం' అన్న అంశంపై ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ మొత్తం సమాజమంతా స్త్రీలను వ్యతిరేకంగానే వున్నదని, స్త్రీకి గౌరవ ప్రతిపత్తులు బొత్తిగా శూన్యమని డాక్టరు మయూర్ అన్నారు.

ప్రపంచంగావున్న క్రూరమైన హింసకు వ్యతిరేకంగా సమాజంలోని అణగద్రొక్కబడిన ఇతర వర్గాలతో బాటు స్త్రీలుకూడా సంఘటితం కావిదే మనదేశ రూపాస్వామ్య వ్యవస్థలో స్త్రీల స్వాతంత్ర్యం సమానత్వాలకు నోచుకొనగలరన్న ఆశ లేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ రోజుకుకూడా 15 సంవత్సరాల వయస్సుగల బాలికలను బాలకు కాదగిన వయస్సుగల పురుషులు వివాహం చేసుకోవడం అత్యంత విద్యావంతులైన మహిళలు నేడు దేశంలో ఇంకా వంటింటికి కట్టుబడిపోవడంవల్ల విచారం వ్యక్తంచేశారు.

దేశ జనాభా 60 కోట్ల 50 లక్షలు కాగా వారిలో సుమారు 48 శాతం స్త్రీలు కలరని, అయితే మొత్తం ఉద్యోగం చేస్తున్నవారిలో స్త్రీలు 20 శాతం కంటె తక్కువని వీరిలో కూడా బాలా మంది వ్యవసాయ కూలీలుగా, ఇళ్ళలో పనిమనుషులుగా, స్వీపర్లుగా, వంటమనుషులుగా పని చేస్తున్నారని డాక్టర్ మయూరీ అన్నారు.

రెండు ఇంజనీరింగ్ సంస్థల జాతీయకరణ

కలకత్తా, డిసెంబరు 16— పశ్చిమ బెంగాల్‌లోని రెండు భారీ ఇంజనీరింగ్ సంస్థలను జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదించనున్నట్టు కేంద్రపరిశ్రమలు, సివిల్ సప్లయిస్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. సోంధీ నిన్న ఇక్కడ చెప్పారు. ఈరెండు సంస్థల మేనేజ్‌మెంట్సును ప్రభుత్వం ఈ వరకే తీసుకొన్నది.

చిత్రసీమ

"శతమానంభవతి"

డిసెంబరు 14 ప్రముఖ నటుడు శ్రీ కైకాల సత్యనారాయణ జీవితంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. 'శతమానంభవతి!' అంటూ వెదికమంత్ర పూర్వక ఆయనకు కనకాభిషేకం జరిగిన రోజు. సత్కర్తలు శ్రీసత్యనారాయణ వ్యవస్థలు మైన గుడివాడ పట్టణంలో.

బాలనాగమ్మ'లో సత్యనారాయణ

శ్రీ సత్యనారాయణ విశాఖలోగూ పొందింపబడిన కైకాల సత్యనారాయణ పురస్కార కమిటీవారికి ఆ రోజు ఆర్థికశాఖామాత్యులు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ మహోత్సవానికి గోపీచంద్, బాబూ, గుమ్మడి ప్రభాకరరెడ్డి అల్లా రామలింగయ్య రావు గోపాలరావు, జమున, ప్రభ మున్నగు నటీనటులతో పాటు నిర్మాతలు, దర్శకులు, సంపాదకులు కూడా వచ్చి, పలికు దిండుదనాన్ని చేకూర్చారు.

శ్రీ సత్యనారాయణ దంపతులను పట్టణప్రముఖులు సహకరించి మునిసిపల్ కమిషనర్ దంపతులు కనకాభిషేక మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు. అనంతరం పలకు అధ్యక్షత వహించిన శ్రీ కటారి సత్యనారాయణ (ఎం.ఎల్.ఎ.) స్వాగతోపన్యాసం పలికారు.

ఈ సందర్భంలో ప్రముఖ నటుడు శ్రీ గుమ్మడి ఇలా మాట్లాడారు: "ఈనాడు ఈ పెండుగలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా వుంది. ఇది మా కుటుంబానికి జరిగిన పర్వదినంగా భావిస్తున్నాం. సామాన్యంగా సినిమాల్లో మంచి వేషాలువేసే వాళ్ళను మంచివాళ్ళనగాను, చెడ్డ వేషాలువేసేవాళ్ళను చెడ్డవాళ్ళనగాను (నిజజీవితంలో) అనుకుంటారు ముఖ్యంగా ఆడవాళ్ళు. సినిమారంగంలో నాతున్న కొద్దిమంది మిత్రుల్లో సత్యనారాయణగారు ఒకరు. నిజంగా మంచి మనిషి."

శ్రీ కోదండ బాబు మాట్లాడుతూ సత్యనారాయణను నేను 'బాబాయి' అంటూంటాను ఒక్కోసారి 'ఏరా' అని కూడా అంటూంటాను. మా బాబాయి నటించిన చిత్రాలను ఒక్కటి కూడా విడవకుండా నా భార్య పిల్లలు చూస్తుంటారు. నేను 14 సంవత్సరాల క్రితం 'లా' కాలేజీలో చదువుకునే రోజుల్లో మా బాబాయిని ఓ ఫ్రెండ్ తీసుకొచ్చి పరిచయం చేశాడు. నేను కూడా సినిమాల్లో చేరాలనే అభిప్రాయాన్ని అప్పుడు నిజానికి ఆ స్నేహితుడు వద్దని తిట్టాడు. బహుశా తనకు నేను పోటీగా వస్తానేమనుకున్నాడేమో! (నవ్వులు) నేను మద్రాసులో చదువుకున్న రోజులనుంచి నాకు అమితగౌరవం ఎంతో నిచ్చి: అప్పుడు మా బాబాయి జమునగారితో కలిసి నటించిన చిత్రంలో (మొదటి చిత్రం) పనిచేశాడు. జమునగారంటే వున్న అభిమానంమా బాబాయి మీదకు మళ్ళింది.

ఆ తర్వాత నేను హీరో కావడం, మా బాబాయి విలన్ కావడం, ఎన్నోసార్లు నేను ఆయనను కొట్టడం (సినిమాల్లో) జరిగింది అన్నారు

ఇంకా ప్రభాకరరెడ్డి, బాబూబాబు, అల్లా రామలింగయ్య, జమున, ప్రభ, దాసరి నారాయణరావు మున్నగు వారు ప్రసంగించిన పిమ్మట శ్రీ సత్యనారాయణ ఆయనకు జరిగిన ఈ కనకాభిషేక మహోత్సవానికి కృతజ్ఞతలు సమాధానం చెప్పారు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

జిగ్గయ్యపేట లేఖ

కళాశాలకు సొంతభవనాల నిర్మాణానికి కమిటీ పూనిక

విద్యావ్యాప్తికి దోహదంచేసే కళాశాల అవసరాన్ని గుర్తించి, ఈ ప్రాంతీయులుచేసిన విశ్వప్రయత్నమైన కృషి వలితంగా కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో శ్రీమతి గెంటేల కమలాంబమ్మ కళాశాలకు 1968 ఆగస్టు ఒక్కవ తేదీన అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల కార్యాలయాలను స్థానిక సైన్సుహాస్టల్‌లో, తరగతులను కళాశాలకంగా నిర్మించిన షెడ్డులో, లైబ్రరీ, సైన్సులాబ్‌లను రెండేండ్ల కళాశాల ప్రారంభదశలో ప్రక్క

గిరిజన ప్రాంతాలలో ఖనిజాలకై అన్వేషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 16— రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను ఖనిజాల దొరికే ప్రాంతాలు పరిశీలించనుంది గనులు, భూగర్భ పరిశోధనశాఖ ఇటీవల చేపట్టింది.

విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకాలోని రక్తకొండ (కొండ) ప్రాంతంలో ఈ శాఖ ఆ ప్రాంతంలోని ఇట్టి యితర వస్తువుల పరిశోధనలు జరుపుతున్నాయి. అల్యూమినియం ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే బాక్సైట్ ఆ ప్రాంతంలో అధికంగా వున్నట్టు ఈ పరిశీలనలో తేలింది. దీనిని ఉపయోగించుకునే పక్షంలో ఆ ప్రాంతంలో నెలకొల్పితే ఆ జిల్లాలోని గిరిజన ప్రాంతాలలోని వారి అభివృద్ధికి, ఇతర వెనుకబడిన ప్రాంతాలలోని వారి అభివృద్ధికి అదిదాగా ఉపయోగపడుతుంది.

ఖమ్మం, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఎక్కడ ఎంతెంత గ్రాఫైట్ లభించేది కనిపెట్టే పరిశోధనలు త్వరలో చేపట్టింది. ఈ పరిశోధనలలో తేలిన అంశాల ప్రాతిపదిక ఖమ్మం జిల్లాలోని కొవిడిగుండ్లలో, ఉమ్మడి శృంగంలో ఒక ఫ్యాక్టరీని ప్రారంభించారు.

గిరిజన ప్రాంతాలలో ఈ శాఖ జరిపిన ఇతర పరిశీలనలివి:

శ్రీకాకుళం జిల్లాలోను, పశ్చిమగోదావరి ప్రాంతాలలోను మాంగనీస్ దొరికే ప్రాంతాలను కనిపెట్టే పరిశీలనలు.

అదిలాబాదు జిల్లాలోని కాందూరు, తిలాని ప్రాంతాలలో మన్నపురాయి దొరికే ప్రాంతాలను కనిపెట్టే పరిశీలనలు. ఖమ్మం జిల్లాలోని బయ్యారం ప్రాంతంలో ఇనుప ఖనిజం దొరికే ప్రాంతాలను కనిపెట్టే పరిశీలనలు. శ్రీకాకుళం జిల్లాలో మాంగనీస్ దొరికే ప్రాంతాల పటాలు. పశ్చిమగోదావరిజిల్లా దేకూడు బేరువలో క్రోమైట్ దొరికే ప్రాంతం పటాలు తయారుచేయడం.



తూర్పుజర్మన్ విదేశాంగ మంత్రి ఆస్కార్ ఫిషర్ న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకున్నప్పటి చిత్రం

సమితిపట్ల విద్వేషంతో అమెరికా ప్రచారం

జనరల్ అసెంబ్లీలో మారిషస్ తీవ్రారోపణ

న్యూయార్కు, డిసెంబరు 16—సమితిలో అమెరికా తరచు వివాదాలకు దిగుతున్నదని, ప్రపంచ సంస్థపట్ల విద్వేష ప్రచారానికి పాల్పడుతున్నట్లు జనరల్ అసెంబ్లీ సమావేశంలో మారిషస్ నేడు దుయ్యబట్టింది. అమెరికాలో ఏదో తీవ్రమైన దోషం కలదని కూడా విమర్శించింది.

మారిషస్ ప్రతినిధి రాధాకృష్ణ రామ్ పల్ సమావేశంలో ప్రసంగిస్తూ పోర్టో ప్రతుక్వాన్ని, ప్రభుత్వ ప్రతినిధిని సమితి నుంచి పైదొలగమని పదేపదే దెప్పరించుతున్నందుకు తీవ్రంగా విమర్శించారు.

అడ్‌హాక్ కమిటీకి ప్రత్యేక కమిటీ అన్న పేరు పెట్టాలని, అడ్‌హాక్ కమిటీ బాధ్యతలను కొనసాగించేందుకు అనుమతించాలని లీగల్ కమిటీ ఎంపిన ప్రతిపాదనపై జనరల్ అసెంబ్లీ చర్చ జరుపుతున్నది.

సమితి ప్రణాళికపైన, సమితి పటిష్టతపైన, అంతర్జాతీయ సహకారం పెంపుదలపైన పరిశీలనకు అడ్‌హాక్ కమిటీ నియమించబడింది.

చర్చ అనంతరం లీగల్ కమిటీ పంపిన తీర్మానం ముసాయిదాను జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

సమితిలో సంపన్న దేశాల నియంతృత్వ మెజారిటీని శ్రీ రామ్‌ఫాల్ విమర్శించారు. వర్ధమాన దేశాలకు వ్యతిరేకంగా ప్రస్తుత సమావేశంలో వ్యవహరించినందుకు మొయినిహాన్‌ను కూడా దుయ్యబట్టారు.

హార్వర్డ్ యూనివర్సిటీలో మొయినిహాన్ ప్రొఫెసర్ వ్యంగ్యంగా ఆయనను "యూనివర్సిటీ గుడు" అని రాంపల్ అన్నారు.

చిన్న దేశాలు మెజారిటీ సంపాదించినవని, అవి మెజారిటీని విచక్షణలేకుండా ఉపయోగిస్తున్నవన్న ఆరోపణ గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు.

ఇది పగం నిజం మాత్రమే. సన్నకాపు దేశాలు ఒక దేశంగా ప్రతిపత్తిని సంపాదించుకొన్న మైనారిటీ దేశాలని పిలవబడుతున్న అగ్రరాజ్యాలు మా ప్రతిపత్తిని నిరాకరిస్తున్నాయి.

"ఈ వరిలో మేము పెద్ద మెజారిటీతో ఆమోదించిన తీర్మానాలను ఈ మైనారిటీ దేశాలు (పెద్దదేశాలు) అనులువర్తించడం లేదు, మాకు ఓటు అయితే వున్నాయి ఈమైనారిటీ దేశాలకు బలం వుంది.

"ఈరకమైన ప్రజాస్వామ్యం అమెరికన్ కాంగ్రెస్‌లో వుందని భావిస్తాను. అయితే, ఆయన వర్ణనా దేశాలలో ప్రజాస్వామ్యవిరుద్ధమైన పద్ధతులు అనుసరించబడుతున్నట్లు మొయినిహాన్ ఆరోపణలు చేసినా అమెరికా అంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకోనడానికి ప్రయత్నించడంలేదు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం 49వ స్నాతకోత్సవ సభలో 'పద్మశ్రీ' భానుమతి రామకృష్ణకు "కళాప్రపూర్ణ" బిరుదునిచ్చి సత్కరించిన సందర్భంలో ఆమె ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

సైనిక తిరుగుబాటులకు సి. ఐ. ఎ. ప్రోత్సాహం

—జార్జి బుష్ సమర్థన

వాషింగ్టన్, డిసెంబరు 16—విదేశాలలో ప్రభుత్వాలను కూల్చివేయడంలో అమెరికన్ గూఢచారి సంస్థ ప్రాతినిధ్యం వహించాలని తాను చెప్పలేనని జార్జిబుష్ నిన్న ప్రకటించారు.

సి ఐ ఎ. సంస్థకు డైరెక్టరుగా పనిచేసిన కాలంలో వారిమీదుగా ప్రెసిడెంట్ ఫోర్డు జార్జిబుష్‌ను ఎన్నిక చేశారు.

అమెరికన్ గూఢచారి సంస్థ డైరెక్టరు పదవిని నిర్వహిస్తున్నప్పుడు తాను వైస్ ప్రెసిడెంట్ పదవికి పోటీలేనేదీ అంగీకరించవచ్చునని ఆయన స్పష్టంచేశారు.

"సైనిక తిరుగుబాటును ముందుకుపుండి నేను నేనే చెప్పలేను" అని అన్నారు సైనిక వ్యవహారాల సెనెట్ కమిటీ విచారణలో తెలియజేశారు.

సిఐఎ డైరెక్టర్‌గా తన విధుల కంటె కమిటీ విచారణ జరుపుతున్నది.

తాత్రి బుష్ రిపబ్లికన్ పార్టీకి మాజీ చైర్మన్ ఏకీభావంగా అమెరికా రాయబారిగా పనిచేశారు.

గూఢచారి సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడంలో తమ రాజకీయాలను పక్కనే పెట్టుకొని వ్యవహరిస్తున్నట్లు గూఢచారి వ్యవహారాల సెనెట్ కమిటీ చైర్మన్ ఫ్రాంక్ చర్చ్ పంపిన ఆరోపణలను జార్జిబుష్ అభ్యంతరం చెప్పారు.

"రాజకీయ అనుభవం ఈ పదవిని నిర్వహించడానికి అడ్డంకిమని అనుకోను. పైగా ఆ అనుభవం అవసరమని భావిస్తున్నాను. అయితే, ప్రతిపాదించబడిన ఈ పదవిని స్వీకరించిన మరుక్షణంలోనే రాజకీయాలను వదలాలని కూడా అంగీకరిస్తున్నాను

ఆకాశవాణి

గురువారం, డిసెంబరు 18

విజయవాడ

ఉ॥ 8-30 మిరియాం వెంకటరంగం: నాదస్వరం, మ॥ 12-05 జి. ఎస్. బాల సుబ్రహ్మణ్యం: గానం, 1-00 చిత్ర తరంగిణి, సా॥ 6-30 కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలు- ఆచార్య కె. పి. సి. శాస్త్రి ప్రసంగం, 7-15 సూత్రిపోషక పదార్థాలు— 3వ భాగం కర్నూలు, డాక్టర్ బి. సి. సుబ్బారావు 8-15 టి. ఎస్. బాలకృష్ణశాస్త్రి: గానం టి. ఎస్. వల్లీశన్: వీణా సహకారగానం

హైదరాబాద్—ఎ

ఉ॥ 6 40 సుప్రభాతాలు: కె. కుటుంబశాస్త్రి 8-30 అందరూ మన్నారు: గానం, సా॥ 5-45 సంగీతసుధ: నీలం, కుంజామణి: వేణువు, 6-30 పత్యం పద్మ-దిర్మించెర: పీరియల్ వాటిక, 7-15 పిటి పేరుశర్మ ఎస్. పి. కె. అవధానం: పరిదయం, 8-45 జానపదగేయాలు: నెల్లూరుజిల్లా వాటలు.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 జానపద లతీఫ్: సితార్ మ॥ 2-50 సుగమసంగీత్: పరణా కపూర్ బృందం, పినోద్ కె పరీక్ష. శాంతా పక్వేనా, తరలోక్‌కపూర్ 8-35 సుగమ సంగీత్: కృష్ణకాన్హే. అలోక్ గంగూలీ తోరామాధుర్. బృందగానం.

యువవాణి: ఉ॥ 7-05 బి. హెచ్. సరస్వతి: గానం, సా॥ 6-10 బి. పరయు. బి. ఉష: గానం, 7-05 నిర్మించి యువజన మందిరి పద్యాలు సమర్పించు కదంబ కార్యక్రమం.

మద్రాసు—ఎ

మ॥ 1-30 ప్రోమా సుకుమార్: గానం 2-10 మనోన్ మణి రంగస్వామి: గానం సా॥ 5-10 పి.సి. ఎమ్: వీణ 9.15 అందాం పంచరత్ని ప్రాముఖ్యం-కోటి మంగళం, ఎం. విశ్వనాథ శాస్త్రి యోగి ప్రవచనం

మద్రాస్—బి

మ॥ 1-30 స్వాతంత్ర్యానంతరం పురోభివృద్ధి-నవీన పునర్నిర్మాణం: పి. విద్యాలత రెడ్డి ప్రసంగం: గృహ నిర్వహణ పనిచేయు సమితి—స్త్రీల కర్తవ్యం: పర్వ పాల్గొనువారు: సుశీలా శ్రీవాత్సవ్, బి. ప్రమీలా రత్నం. సా॥ 7-30 పాశ్చాత్య సంగీతం.

కడప

ఉ॥ 7.45 డి. కె. పట్టమ్మాళ్: గానం. 8.20 డి ఉష: గోటువాద్యం. సా॥ 5-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు. 7-15 ఎళవులలో గొర్రెదోటుతనం—పరిదయం పాడి పరిశ్రమ లాభదాయకం: రైతులో పరిదయం. 7.45 మధుర స్మృతి.

ఏపణివీధి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, డిసెంబరు 16—	
బంగారం స్టాండర్డ్	939-50
వెండి (.999)	1.098-00
(.916)	1.093-00
మద్రాసు, డిసెంబరు 16—	
బంగారం స్టాండర్డు పదిగ్రాములు	553-00
వెండి కిలో	1.120-00
పది గ్రాములు	11-10
చెన్నై	
మద్రాసు, డిసెంబరు 16—	
వంద కిలోల బస్తా	420-00
	422-00

దక్షిణ మధ్య రైల్వే
వేలం అమ్మకం నోటీసు

లాస్ట్ ప్రాపర్టీ ఆఫీసు / గూడ్స్ షెడ్స్‌లోవున్న కన్‌సైన్‌మెంట్లు దిగువ తెలియపర్చబడిన స్టేషన్‌లలో అదే లేదీలలో వేలంలో అమ్మబడును.

20-12-1975, 22-12-1975, 23-12-1975	పార్సెలు ఆఫీసు విజయవాడ
27-12-1975	కావలి గూడ్స్‌షెడ్
30-12-1975, 31-12-1975	తాడేపల్లి & వించిపేట గూడ్స్‌షెడ్/విజయవాడ
3-1-1976	తాడేపల్లి ట్రాన్సిట్‌షెడ్
5-1-1976	రాజమండ్రి గూడ్స్ షెడ్

వీటిందనలు మరియు వివరములకు పార్సెలు సూపర్‌వైజర్, గూడ్స్ సూపర్‌వైజర్, విజయవాడ, చీఫ్ ట్రాన్సిట్‌పెంటు పోర్మెన్, తాడేపల్లి ట్రాన్సిట్ షెడ్ మరియు కావలి, రాజమండ్రి స్టేషన్ మాస్టర్లను సంప్రతించండి.

డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్),
విజయవాడ

Pub 390/75-76

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు DS/W/BZA/1/76

దిగువ తెలియపర్చబడిన పనులకు విడివిడిగా సీలువేసిన పబ్లిక్ టెండర్లు 8-1-1976 తేదీ గం. 15-00 ల వరకు దిగువ సంతకముదారువిచే కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	పనియొక్క వివరాలు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ డిపాజిట్
1/76	సంక్యాల-నల్‌డివిజన్ పై దానకొండ మరియు బ్రోడావలం స్టేషనుమధ్య బ్రిడ్జి స్టీల్‌వర్క్ పెయింటింగ్	రు. 83,700/-	రు. 2099/-
2/76	సంక్యాల-లోకో రన్నింగ్ స్టాఫ్‌కు అదనంగా 22 బెడ్స్ వసతిలో సహా ప్రపోజ్డ్ రన్నింగ్ రూమ్	51 000/-	1275/-

నిర్ణీత ఫారములోవున్న దరఖాస్తు ఫారమునకు వ్యయంగా పొందితోరితే ప్రతి నెట్టుకు రు. 10/- పోస్టుద్వారా పొందగోరితే రు. 12/- లు చెల్లించి రశీదు దాఖలు చేసి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారి కార్యాలయమునుండి పొందవచ్చును. టెండరు ఫారములు అరీదు డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ లేక చీఫ్ క్యాషియర్, సికింద్రాబాద్ లేక దక్షిణ మధ్యరైల్వేలోని ఎన్నికను మూడురెట్లు చెల్లించవచ్చును. అందుమీదట పొందిన రశీదు టెండరు ఫారములకొరకు పెట్టుకొనే దరఖాస్తుకు జతపరచి పైన పేర్కొన్న ఆఫీసుకు పంపాలి. దరఖాస్తులు టెండరు దాఖలు పూర్తి చిరునామా తెలియపర్చాలి, టెండరు ఫారము అరీదు వాపసు ఇవ్వబడదు.

టెండరు ఫారములు యిచ్చుటకు ఆఖరు తేదీ	7-1-1976
డివిజనల్ క్యాషియర్ (పే) విజయవాడ వారికి ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లించుటకు ఆఖరు తేదీ	8-1-1976
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	9-1-1976 గం. 14.30లు
టెండర్లు తెరచునపుడును మరియు తేదీ	9-1-1976 గం. 15.00లు

డివిజనల్ సూపరింటెండెంట్
విజయవాడ

Pub 404/75-76

కావలెను

ప్రసిద్ధిచెందిన క్రిమిసంహారకమందుల ఉత్పత్తిదారులకు ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లుగా వున్నవారు—ఆంధ్రప్రదేశ్ అంతటా జిల్లావారి స్టాకిస్టులను నియమించదలచినారు. స్టాకిస్టులు ఆర్థిక స్థోమతు కలిగి ప్రారంభములో పెట్టుబడి పెట్టగలవారై వుండాలి. మంచి రికార్డులు కౌంటరు కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు కన్‌సైన్‌మెంటుపద్ధతిపై ఆఫరు చేయవచ్చును. పూర్తి వివరములు మరియు బ్యాంకర్స్ పేరుతో

బాక్స్ నెం. 1025, C/o. ఆంధ్రజ్యోతి, విజయవాడ-10 కు వ్రాయండి.

కంచికచర్ల గ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. /75 A1 తేదీ : 13-12-75

కృష్ణా జిల్లా నందిగామ తాలూకా కంచికచర్ల గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు మరియు వస్తువులు సప్లయి చేయుటకు పంచాయతీ కార్య నిర్వాహక అధికారివిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది 26-12-75 సా॥ 3-00 గం॥ వరకు సీలువేసిన టెండర్లు స్వీకరింపబడును. అదేరోజు సా॥ 3-30 గం॥కు టెండరుదార్లు సమక్షమున వచ్చిన టెండరు తెరువబడును. డిపాజిట్లు ముందుగా చెల్లించి రశీదు టెండరు దరఖాస్తుకు జతపర్చవలెను. వరతులు ఇతర వివరములు ఆఫీసు నుండి తెల్సుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు రు.	ధరావత్తు రు.	కాలము
1	N. H. 9 నుండి (Post Office) శ్రీ కుర్రా సర్వయ్య గారి ఇంటివరకు తారు రోడ్డు చేయుట. (మూడవ పర్యాయము)	16,000/-	800/-	5 రోజులు
2.	1975-76 సం॥కు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట.		50/-	
3.	— „ — వాటరు సప్లయి స్కీము సామానులు సప్లయి చేయుట.		25/-	
4.	— „ — పబ్లిక్ హెల్త్ పామానులు సప్లయి చేయుట		25/-	

N. B : ఒకటవ అయితమునకు తారు డిపార్టుమెంటులుగా సప్లయి చేయబడును

(సం) కె. వి. సుబ్బారావు, బి. ఎస్.
ఎగిక్యూటివ్ ఆఫీసరు.

తే. 13-12-75.

వర్గీకృత ప్రకటనలు

EDUCATIONAL

Wanted English Teacher

To lead the Department of English in a reputed private school. Retired Lecturers or School teachers preferred. Salary consumerate with qualifications. Apply with details to Box No 1024 C/o. Andhra Jyoti, Vijayawada-10

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా ఎంపాయితీ ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను, గుంటూరుజిల్లా, దాచేపల్లి తాలూకా పశ్చిమ తాడిపర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్ గారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని ది 28-12-75 సాయంత్రము 3 గం॥ వరకు సీలు టెండరు స్వీకరింపబడును అదేరోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరుదార్లు దరావత్తు చెల్లించి, టెండర్లదాఖలు చేసుకొనవచ్చును, ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వివరము	దరావత్తు
1	0 9" × 6'-0 Dia 8 Nos	Rs 100/-
2.	1'0 × 6'0 Dia 8 Nos	
3.	1'6" × 6'-0 Dia 4 Nos	

సర్వులు.

పశ్చిమ తాడిపర్రు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

పెనుమదం గ్రామ పంచాయితీ, పశ్చిమపుం తాలూకా, ప. గో. జిల్లా

ది. 27-12-75 వ. తేదీ శనివారం సూర్యాస్తమయం గం. 3-00 ల వరకు పెనుమదం గ్రామపంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ఈ క్రింది సుదహరించిన పనులు చేయుటకుగాను గ్రామపంచాయితీ రికార్డు కంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు తీసుకొనబడి గం. 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరవబడును. టెండరు దరావత్తు చెల్లించిన టెండర్లు అంగీకరింపబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

పని వివరము

1. 300 కొబ్బరి మొక్కలు సప్లయి చేయుటకు
   ఎస్టిమేటు మొత్తం: —
   దరావతు: 100-00
2. చెత్తబుట్ల లాంటివేకొబ్బరిమొక్కలు నాటుటకు
   ఎస్టిమేటు మొత్తం: 360-00
   దరావతు: 20-00

(సం) వి. అప్పారావు
తేదీ 15-12-75 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

"నా పంట నాట్యమాడుతూంది.. జై కిసాన్ ఎరువుల నుండి పచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జైకిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! పిచికి భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జైకిసాన్ ఎరువులందున్నది. ఇవి "జైకిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన ఎరుపు రంగు జవారి పాపులలో సులభంగా దొరుకును".

జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ
అధిక దిగబడులకు, అధిక లాభాలకు
అత్యంత శక్తివంతమైన ఎరువులు

JAI KISAAN

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు—
కర్నూలు, సికింద్రాబాదు, పంజిం, బెంగళూరు, హుబ్లి, నాగపూరు, పూనా.

లింటాస్-ZUA.47-305 TM

'ఆత్యయిక పరిస్థితిలో డిటెన్షన్‌పై ఏ పౌరుడు కోర్టులో సవాలు చేసేందుకు వీలులేదు'

—సుప్రీంకోర్టులో శ్రీ నిరేన్ డే వాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 15—ఆత్యయిక పరిస్థితి అమలులో వున్న కాలంలో ఏ పౌరుడైనాకాని హెబియస్ కార్పస్ రిట్‌కై హైకోర్టులో దరఖాస్తు పెట్టుకొనే హక్కును వినియోగించడానికి కాని, ప్రభుత్వ ఉత్తర్వుకిందట తన డిటెన్షన్‌ను సవాలుచేయడానికి కాని వీలులేదని అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే నేడు సుప్రీంకోర్టులో వాదించారు.

"1975 జూన్ 27న జారీఅయిన రాష్ట్రపతి ఉత్తర్వుకు అర్థం పర్యవసానం ఇదే' అని శ్రీ డే పేర్కొన్నారు.

"ఇది అంతరార్థానికు సంబంధించిన సమస్య కాదు' అని ఆయన అన్నారు.

ఆత్యయిక పరిస్థితి ప్రకటన అనంతరం నిర్బంధంలో ఉంచిన డిటెన్యూల తరపున దాఖలైన హెబియస్ రిట్ దరఖాస్తులు చెల్లనేరవని ప్రభుత్వం తెలిపిన ప్రాథమిక అభ్యంతరాన్ని కర్నాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ హైకోర్టులు త్రోసివుత్తరించి కేంద్ర ప్రభుత్వం అప్పీలు చేసినదే కేంద్ర ప్రభుత్వం తరపున శ్రీ డే వాదిస్తున్నారు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్. రే అధ్యక్షతనఅయిదుగురున్యాయమూర్తులు- శ్రీయుతులు హెచ్. ఆర్ ఖన్నా, ఎమ్ హెచ్ బేగ్ వై వి చంద్రచూడ్, పి ఎన్ భగవతి-తో కూడిన బెంచి ఈ అప్పీళ్ళను విచారిస్తున్నది.

ప్రభుత్వం దాఖలు చేసుకొన్న అప్పీళ్ళకుతోడు, డిసెన్యూల తరపున వచ్చిన ఆరు దరఖాస్తులను కూడా విచారించడానికి కోర్టు అనుమతించింది.

ఈ కేసు విచారణలో జోక్యంచేసుకొని తమ వాదన వినిపించడానికి ఇప్పుడు అనుమతించిన ఆరు దరఖాస్తులు కొత్త కొత్త బాటిని అనుసరించడలో

అడ్వాన్స్ తరపున శ్రీ ఎ. కె. సేన్ వాదిస్తూ, ఆత్యయిక పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ప్రభుత్వం గైకొన్న ఒకానొక చర్య న్యాయవిరుద్ధమైనప్పటికి, రాజ్యాంగంలోని 359 సూత్రం దృష్ట్యా, దానిని కోర్టులో సవాలు చేయడానికి వీలులేదు.

జూన్ 27వ తేదీనాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ప్రాథమిక హక్కులలో దేని అమలుకోసమైనా కోర్టులో దరఖాస్తుచేసే హక్కును పూర్తిగా తొలగించివేసింది. ఇది 1962 నాటి ఉత్తర్వుకు భిన్నమైనది. ఆ సందర్భంలోనే ఆ ఉత్తర్వులోనే పేర్కొన్న కొన్ని చట్టాల విషయంలోనే అటువంటి ఆంక్షలు విధించడం జరిగింది. ఈ రెండు ఉత్తర్వులకు మధ్య గల వ్యత్యాసాన్ని గమనించకుండా హైకోర్టులు లోగడ సుప్రీం కోర్టు చెప్పిన తీర్పులకు అనుగుణంగా వ్యవహరించడం ద్వారా తప్పిదం చేశాయి

తమ వాదనలో దిగువ విషయాలు నివేదించారు :

వ్యక్తి స్వేచ్ఛా హక్కు. కామన్ లా హక్కు (సంప్రదాయ జనితమైన హక్కు) కాని, సహజసిద్ధమైన హక్కుకాని, శాసనత్తమైన హక్కుకాని కాదు

అందుచేత రాజ్యాంగం 21 వ సూత్రం ద్వారా సంక్రమించిన వ్యక్తి స్వేచ్ఛ హక్కుకుకాని, సుప్రీమ్‌కోర్టులోకాని, హైకోర్టులోకాని హెబియస్ కార్పస్ రిట్‌కై దరఖాస్తు దాఖలు చేసుకొనే హక్కుకుకాని కామన్ లా ఆధారమని వాదించడానికి వీలులేదు,

ఆత్యయిక పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ప్రభుత్వం గైకొన్న ఒకానొక చర్య న్యాయవిరుద్ధమైనప్పటికి. రాజ్యాంగంలోని 359 సూత్రం దృష్ట్యా, దానిని కోర్టులో సవాలు చేయడానికి వీలులేదు.

జూన్ 27వ తేదీనాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ప్రాథమిక హక్కులలో దేని అమలుకోసమైనా కోర్టులో దరఖాస్తుచేసే హక్కును పూర్తిగా తొలగించివేసింది. ఇది 1962 నాటి ఉత్తర్వుకు భిన్నమైనది. ఆ సందర్భంలోనే ఆ ఉత్తర్వులోనే పేర్కొన్న కొన్ని చట్టాల విషయంలోనే అటువంటి ఆంక్షలు విధించడం జరిగింది. ఈ రెండు ఉత్తర్వులకు మధ్య గల వ్యత్యాసాన్ని గమనించకుండా హైకోర్టులు లోగడ సుప్రీం కోర్టు చెప్పిన తీర్పులకు అనుగుణంగా వ్యవహరించడం ద్వారా తప్పిదం చేశాయి

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ ఎన్. రే అధ్యక్షతనఅయిదుగురున్యాయమూర్తులు- శ్రీయుతులు హెచ్. ఆర్ ఖన్నా, ఎమ్ హెచ్ బేగ్ వై వి చంద్రచూడ్, పి ఎన్ భగవతి-తో కూడిన బెంచి ఈ అప్పీళ్ళను విచారిస్తున్నది.

ప్రభుత్వం దాఖలు చేసుకొన్న అప్పీళ్ళకుతోడు, డిసెన్యూల తరపున వచ్చిన ఆరు దరఖాస్తులను కూడా విచారించడానికి కోర్టు అనుమతించింది.

ఈ కేసు విచారణలో జోక్యంచేసుకొని తమ వాదన వినిపించడానికి ఇప్పుడు అనుమతించిన ఆరు దరఖాస్తులు కొత్త కొత్త బాటిని అనుసరించడలో

అడ్వాన్స్ తరపున శ్రీ ఎ. కె. సేన్ వాదిస్తూ, ఆత్యయిక పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ప్రభుత్వం గైకొన్న ఒకానొక చర్య న్యాయవిరుద్ధమైనప్పటికి. రాజ్యాంగంలోని 359 సూత్రం దృష్ట్యా, దానిని కోర్టులో సవాలు చేయడానికి వీలులేదు.

జూన్ 27వ తేదీనాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ప్రాథమిక హక్కులలో దేని అమలుకోసమైనా కోర్టులో దరఖాస్తుచేసే హక్కును పూర్తిగా తొలగించివేసింది. ఇది 1962 నాటి ఉత్తర్వుకు భిన్నమైనది. ఆ సందర్భంలోనే ఆ ఉత్తర్వులోనే పేర్కొన్న కొన్ని చట్టాల విషయంలోనే అటువంటి ఆంక్షలు విధించడం జరిగింది. ఈ రెండు ఉత్తర్వులకు మధ్య గల వ్యత్యాసాన్ని గమనించకుండా హైకోర్టులు లోగడ సుప్రీం కోర్టు చెప్పిన తీర్పులకు అనుగుణంగా వ్యవహరించడం ద్వారా తప్పిదం చేశాయి

శ్రీ బి. శివరావు హరాన్మరణం

న్యూఢిల్లీ డిసెంబరు 15—ప్రముఖ జర్నలిస్టు, పార్లమెంటేరియన్ శ్రీ బి. శివరావు నేటి సాయంత్రం ఇక్కడ తమ నివాసభవనంలో గుండెపోటు వచ్చి మరణించారు. ఆయనకు వయస్సు 85 సంవత్సరాలు.

[illegible] తయారుచేయ[illegible] ఆయన భార్య వున్నారు.

తమ నివాసభవనంవద్ద కొంతమందితో మాట్లాడుతూ వుండగా హఠాత్తుగా గుండెపోటు వచ్చి సాయంత్రం 5-30 గంటలకు మరణించారు

ప్రధాని పరామర్శ

శ్రీ శివరావు మృతిచెందారన్న వార్త తెలియగానే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఆయన నివాసభవనానికి వెళ్ళి ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు

శ్రీ శివరావు గొప్ప సంస్కృతి, నిజాయతీకల వక్తి అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ శ్రద్ధాంజలి ఘటించారు

రాష్ట్రపతి సంతాపం

శ్రీ శివరావు మృతివల్ల తీవ్ర నష్టం కలిగిందని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు వర్ణించారు. జర్నలిజం ఉన్నత సంప్రదాయాలను నిలబెట్టిన వ్యక్తి అన్నారు

జీవిత సంగ్రహం

శ్రీ శివరావు ప్రముఖ జర్నలిస్టు, కార్మిక నాయకుడు రాజ్యాంగ వ్యవహారాల నిపుణుడు

మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో గ్రాడ్యుయేట్ డిగ్రీ పుచ్చుకున్న తరువాత శ్రీమతి అనిబిసెంట్ ప్రభావంతో 'న్యూఇండియా' పత్రికలో చేరడంతో జర్నలిస్టుగా జీవితం ప్రారంభించారు. తరువాత ఒక దినపత్రికలో తన తొలిక కాలాన్ని దక్షిణాదిలో కార్మికోద్యమం నిర్మాణానికి కృషి చేశారు.

1935 నుంచి హిందూ పత్రికకు ఢిల్లీ విలేకరిగా దాదాపు 20 సంవత్సరాల పాటు పనిచేశారు. యుద్ధ సమయంలో అమెరికన్ వార్తాపత్రిక బాల్టిమోర్ సన్‌కు విలేకరిగా కూడా పనిచేశారు.

న్యూఢిల్లీలో ఆసియా సంబంధాల మహాసభ ఏర్పాటుకు అయన కారణుడు.

1946 జులైలో రాజ్యాంగ సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు.

1947 నుంచి ఆయన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి భారత ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా అయిదు సార్లుపాలు పాల్గొన్నారు. 1952లో లోకసభకు, 1957లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1962 నుంచి 1968 వరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌లో సభ్యుడుగా పనిచేశారు.

ఆయన పెద్ద కొడుకు శ్రీ బి వంజీవరావు ప్రముఖ పత్రికారచయిత. తరువాత కొడుకు శ్రీ బి. వరదేంగరావు హోగ్‌లోనిఅంతర్జాతీయసంస్థలకు సలహాదారుగా పనిచేస్తున్నారు. మూడవ కొడుకు శ్రీ బి రామారావు రిజర్వు బ్యాంకులో గవర్నరుగా పనిచేశారు.

ఆదాయాల ఐచ్ఛిక వెల్లడికి గడువు ఈనెల 31వ తేదీ

విజయవాడ, డిసెంబరు 15—ఆదాయాలను, సంపదలను బచ్చికంగా వెల్లడిచేసే ఆర్డినెన్సు ప్రకారం. ఆదాయం పన్ను శాఖ కమిషనర్లకు ఈ వివరాలను దాఖలుచేయడానికి ఆఖరి తేదీ ఈ నెల 31. ఈ సంగతిని స్పష్టంచేస్తూ, ఆదాయం పన్ను శాఖ ప్రజా సంబంధాల శాఖ అధికారి ఒక ప్రకటనచేశారు. ఇంతవరకు ఆదాయాలను, సంపదలను వెల్లడించని వారు ఆంధ్రప్రదేశ్‌లో ఎవరయినావుంటే కొత్త సంవత్సరం ప్రారంభం కాకముందే ఆ ప్రకటనలను దాఖలుచేసి చీకూ, చింతా లేకుండా నూతన సంవత్సరంలో జీవితం ప్రారంభించవలసిందిగా ఆదాయం పన్ను శాఖ కమిషనర్లు ప్రకటనలో కోరుతున్నారు.

ఇంతవరకు వెల్లడించని ఆదాయాలను, సంపదను ఇప్పుడు బచ్చికంగా ప్రకటించేవారికి ఎట్టి "న్యూనత" కాని 'పిర్రపేడు' గాని వుండదని వారు మరొక సారి స్పష్టం చేస్తున్నారు.

సమగ్ర ఆంధ్రప్రదేశ్ చరిత్ర ప్రచురణకు నిధుల మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15—రాష్ట్రపురావస్తు శాఖ ఆధ్వర్యాన సమగ్ర ఆంధ్రప్రదేశ్ చరిత్ర తెలుగులో వెలువరించుటకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 85వేల రూపాయలను మంజూరుచేసినది.

సాంఘిక, సంస్కృతి, సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడొక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ, ఇదే అంశంపై ప్రస్తుతం ఇంగ్లీషులో వున్నట్టి గ్రంథంలో పేర్కొన్న విలువైన దృక్పథాలను మరింత పరిపుష్టం చేయడానికి తెలుగు రచన ఉద్దేశించినట్టు తెలియజేశారు.

రచనా పథకం 1975-76 సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలలో పూర్తి చేయవలసి వుంటుంది.

శ్రీ సంజయ్ గాంధి జన్మదినోత్సవం

అల్లాహాబాద్, డిసెంబరు 15—భారతీయ యువజన కాంగ్రెస్ కేంద్ర కౌన్సిల్ సభ్యుడుగా ఇటీవల ఎన్నికైన శ్రీ సంజయ్‌గాంధి 30 వ జన్మదినోత్సవం ఇక్కడ పెద్దఎత్తున జరిగింది.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి 1975-76 లో 66 లక్షలు

చేపలుపట్టే మెక్కికో ట్రాలరు మూడు నెలలలో రానున్నట్టు గుంటూరు సభలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 15— పడమరంలో చేపలు పట్టటానికి మెక్కికోనుంచి దిగుమతి చేసుకుంటున్న 75 లక్షల రూపాయల విలువగల ఆధునికమైన రెండు ట్రాలర్లలో ఒకటి 1976 మార్చిలోగా రాగలదని, ఈ ట్రాలర్ల కొనుగోలుకు 11 మంది ప్రయివేట్ వ్యక్తులు కూడా ప్రభుత్వం లైసెన్సులు దారీచేసిందని, రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి తెలియజేశారు.

గుంటూరు పట్టణంలో లేదరు కోర్టు సమీపంలో మత్స్యశాఖ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన క్లస్టర్‌బాక్ అమ్మకం పథకానికి మంత్రి నేటి సాయంత్రం ప్రారంభోత్సవంచేస్తూ ఈ విషయం చెప్పారు.

పిడేశాలలో చేపలుగాలిన 'ఫ్రైడు' రొయ్యలు, తదితర వాణ్యత కలిగిన రొయ్యలను విశాఖపట్నం నుంచి కొన్ని ప్రయివేట్ కంపెనీలు ఒక్కొక్కటి పిడేశాలకు 1.5 కోట్ల రూపాయల విలువగల రొయ్యలను ఎగుమతి చేస్తున్నాయని మంత్రి చెప్పారు.

రాష్ట్ర మత్స్యశాఖకు 1974-75లో నాలుగు లక్షల రూపాయల నేటాయింపుగా 1975-76లో 66 లక్షలు కేటాయించారని శ్రీ మునుస్వామి తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా రొయ్య ప్రయోగాలు చేసేందుకు ఉద్యమాలను ఏర్పాటు చేస్తున్నామని, చేపల సహకార సంస్థలను కూడా విస్తరయాలను కేటాయిస్తామని అయన చెప్పారు. కార్పొరేషన్లపై విమర్శలు వున్నాయని, కాని, మత్స్యశాఖ మంత్రి అధ్యక్షతన అన్ని కార్పొరేషన్లు సక్రమంగా నడుస్తున్నాయని అయన అన్నారు.

నైలాన్‌దారం తయారుచేసే ఫ్యాక్టరీని ఏర్పాటుచేయడానికి కేంద్రం అనుమతికి విజ్ఞప్తిచేశామని ఆయన చెప్పారు.

తొలగింపుకు ఇచ్చే పన్నుడీ రద్దుచేసే సమస్యలేమి. తొలగింపు, మెయ్యిడ్డు మిలాలలో సమానంగా పనులు కలుగచేసే పట్టాన్ని వచ్చే పార్లమెంటు సమావేశంలో అంగీకరిస్తారన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

కార్పొరేషన్ కేంద్రంగా కాకినాడ

కార్పొరేషన్ కేంద్ర స్థానంగా కాకినాడను ఎన్నిక చేశామని మంత్రి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ మూడు కోట్ల రూపాయల మూలధనంతో కార్పొరేషన్ ప్రారంభించారని ప్రధాని ఆర్థిక కార్యక్రమంలో పేర్కొన్నట్టు దళారీలను నిర్మూలించే కార్యక్రమమే కార్పొరేషన్ లక్ష్యమని తెలియజేశారు. కార్పొరేషన్ క్రింద చేపల గిడ్డంగులు, ఐస్ ఫ్యాక్టరీలు వున్నాయని. చేపలు విక్రయించడానికి ఇవి వసతులు కలుగజేయని అయన అన్నారు.

కాకినాడ బోటు యార్డులో 100 పేరు నుంచి అదు లక్షల రూపాయల వరకు ఖరీదు చేసే 800 బోట్లను బ్యాంకులు, తదితర సంస్థ ఆర్థిక సహాయంతో లాక్కు కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.

జిల్లా అభివృద్ధికై పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాలో రెండు గ్రామాలను దత్తత చేసుకున్నారని. గుంటూరు జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత చేసుకోగలమని అయన తెలియజేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. ఎస్. శర్మ ప్రసంగిస్తూ, దినదినం ధరలు పెరుగుతున్న నైలాన్ దారం తయారు చేసే మిల్లును రాష్ట్రంలో స్థాపించాలని కోరారు.

అందరు కార్పొరేషన్ల శ్రీ పెద్ద సింగు లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రం నుంచి 5% లక్షల రూపాయల విలువచేసే బోటులు ఫ్యాక్టరీని పారించినందుకు మంత్రిని అభినందించారు.

ఆంధ్ర బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీ కాత్త అందించిన సమర్పణచేశారు.

కాకినాడలో మత్స్య పారిశ్రామికులకు మరబోట్లను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి ప్రదానం చేసినప్పటి ఫొటో

గోదావరి నదీజలాల వినియోగంపై అయిదు రాష్ట్రాలమధ్య ఒప్పందం

ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 15— గోదావరి నదీ జలాల వినియోగంపై సామరస్య పూర్వకమైన ఒప్పందం కుదిర్చే నిమిత్తం అయిదు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఈ నెల 19 వ తేదీనాడు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది..

కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరౌతారు.

గత జులై 19న ఢిల్లీలో సంయుక్త సమావేశం తరువాత ఈ రాష్ట్రాలు పేర్కొనగా కుదుర్చుకొన్న శాశ్వతిక ఒప్పందాలను దృష్టిలో వుంచుకొని సమగ్రమైన ఒప్పందాన్ని రూపొందించడానికి ఈ సమావేశం యత్నిస్తుంది.

జులై సమావేశానంతరం ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర - మధ్యప్రదేశ్, మహారాష్ట్ర- ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ — ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ — ఒరిస్సా మధ్య శాశ్వతిక ఒప్పందాలు జరిగినవి. ఈ ఒప్పందాలన్నిటిని ఢిల్లీ సమావేశం దర్శిస్తుంది

చర్చి భవనం కూలి ఇద్దరికి గాయాలు

కాకినాడలో దుర్ఘటన

కాకినాడ, డిసెంబరు 15— స్థానిక పురాతన చర్చి భవనం నేటి మధ్యాహ్నం కూలిపోవడంవల్ల ఇద్దరికి గాయాలు తగిలాయి. గాయపడినవారిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఇద్దరు కాపీచేస్తీలు ప్లాస్టరింగ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదానికి తెలిసిన వెంటనే స్థానిక అగ్నిమాపకదళం ఇన్‌చార్జిఅధికారి శ్రీ ఎస్. దాబూరావు, సిబ్బందితో కలసి వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళి శిథిలాలలో చిక్కుకొన్న ఒకనిని రక్షించారు.

ఈ సంఘటన జరిగిన 20 నిమిషాలకు ముందు ఆ చర్చిలో సుమారు నాలుగు వందల మంది పిల్లలు ప్రార్థన చేసి వెళ్ళిపోయినట్టు చర్చి పాస్టర్ రేవరెండ్ శ్రీ టి. జె వెంకటరత్నం తెలియజేశారు.

వెంటనే విజయవాడ సిటీబస్‌ల జాతీయం

పశ్చిమకృష్ణా ఎన్. జి. ఓ. ల సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 15— ప్రజా భద్రతను దృష్టిలో వుంచుకొని, రోడ్డు ప్రమాదాల నివారణనుగాను వెంటనే విజయవాడ సిటీబస్ సర్వీసులను జాతీయం చేయవలసిందిగా పశ్చిమ కృష్ణా ఎన్. జి ఒ. సంఘం విజ్ఞప్తిచేసింది. సంఘం కార్యవర్గం మొన్న ఇక్కడి సమావేశాన్ని ఇటీవల విజయవాడలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపట్ల బాధను, ఆందోళనను వ్యక్తంచేసింది.

శ్రీ టి ఆర్. సింగ్‌ను, శ్రీ వెంగాయమ్మ సూర్యనారాయణరావును, శ్రీ ఎస్. జగన్నాథనారావును జిల్లా కార్యవర్గ సభ్యులుగా సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌కు ప్రెస్సిడెంట్, అల్టర్నేటివ్ మెంబర్సుగా శ్రీ గొంది వెంకటేశ్వరరావును, శ్రీ పి రాధాకృష్ణమూర్తిని, శ్రీ ఎం. టి. దాసును, శ్రీ ఎ. శ్రీనివాసరావును కార్యవర్గం నియమించింది.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ కమిటీలో శ్రీ తిపారీక సభ్యత్వం

న్యూఢిల్లీ, డిసెంబరు 15— కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీలో రైల్వేశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ సభ్యుడుగా నియమితులైనట్టు తెలుస్తున్నది.

జనాభా సమస్యలపై సదస్సు

మెక్సికోసిటీ, డిసెంబరు 15—జనాభా సమస్యలపై అంతర్జాతీయ మహాసభ 1977 ఆగస్టులో మెక్సికోలో జరుగుతుంది. 49 దేశాలకు చెందిన 1800 మంది నిపుణులు ఈ సభలో పాల్గొంటారు.

(శ్రీ గోపాలకృష్ణయ్య 35 మంది తాలర్లకు నైలాన్ దారం కొనుగోలుకు ఋణ సహాయంచేశామని తెలియజేశారు.

తదుపరి మంత్రి 35 మందికి నైలాన్ దారాన్ని, నలుగురికి బూర్లు నేయడానికి పత్రాలను పంపిణీచేశారు.

కార్పొరేషన్ ప్రొడక్షన్ మేనేజర్ శ్రీ కాత్త అందించిన సమర్పణచేశారు.

తెలంగాణాలో రిజిస్ట్రేషన్ సౌకర్యాల హెచ్చింపు

కొత్తగా 20 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబరు 15—ఈ నెల ఆరవ తేదీ నుంచి కొత్తగా 20 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రారంభించడంతో తెలంగాణాలో రిజిస్ట్రేషన్ సౌకర్యాలను పెంపొందించడం జరిగిందని ఒక అధికార ప్రకటన పేర్కొంటున్నది

ఈ దిగువ పేర్కొన్న తాలూకా కేంద్రాలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కొత్తగా ఏర్పాటైనవి.

హైదరాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని పర్గీ, షాద్‌నగర్, అచ్చంపేట, కొల్లాపూరు, ఆత్మకూరు.

వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని పర్కాల్, ములుగు, యెల్లందు, బూర్గంపాడు, రామన్నపేట.

నిజామాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కొండ, తోగిపేట, నారాయణఖేడ్, గజ్వేల్, వర్నూర్, బోథ్, అసిఫాబాద్, మంథని.

తెలంగాణాప్రాంతంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసుల మొత్తం సంఖ్య 73.

గుడిసె దగ్ధమై నల్గురి మృతి

మెట్‌పల్లిలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15— మెట్‌పల్లిలో నరసయ్య అనే వ్యక్తి గుడిసెకు ప్రమాదవశాత్తు మొన్న తెల్లవారుఝామున నిప్పంటుకుని నిద్రిస్తున్న నలుగురు వ్యక్తులు దగ్ధమయ్యారు.

పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు అందిన సమాచారం ప్రకారం గుడిసెలో కరోసిన్ దీపం బోర్లపడి ఈ ప్రమాదం జరిగింది. పైకప్పు అంటుకోగా పిల్లలు ప్రమాదాన్ని గమనించి తండ్రికి చెప్పగా, అతడు బయటకువచ్చి నలుగురిని పోగు చేసేలోగా కప్పుకూలి అతని భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు.

యూరప్ ఉమ్మడిమార్కెట్‌తో వాణిజ్యం విస్తరణ

భారత ప్రతిపాదనపట్ల ఫ్రెంచి మంత్రి హర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 15—ఫ్రాన్స్‌లోను, యూరప్ ఉమ్మడి మార్కెట్‌లోని తదితర దేశాలతోను వాణిజ్యం, ఆర్థిక సహకారం విస్తరణకు భారతదేశం సూచించిన పెక్కు ప్రతిపాదనలపట్ల, ప్రస్తుతం ఇక్కడి ఉన్న ఫ్రెంచి విదేశ వాణిజ్యశాఖ మంత్రి నోబెర్ట్ పెగర్ తమ హర్షం ప్రకటించారు.

భారత విదేశాంగ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయతో చర్చలలో అయన ఈ వైఖరి వ్యక్తం చేశారు.

ప్రస్తుతపు భారత-ఫ్రాన్స్ ఉమ్మడి కమిషన్ స్థాయిని మంత్రుల స్థాయికి పెంచాలని భారత దేశం సూచించింది. వచ్చే నెలలో ఫ్రెంచి ప్రధాని భారత దేశాన్ని సందర్శించే సందర్భంలో ఈ సమస్య అన్నిటిని చర్చిస్తారు.

ఇతర దేశాలలో ఇండియా, ఫ్రాన్స్ సంయుక్తంగా పరిశ్రమలను భారత దేశపు పనివారు, పరికరాలు, ఫ్రాన్స్ పెట్టుబడి, సాంకేతిక విజ్ఞానం సహయంతో నెలకొల్పాలన్న సూచనపట్ల కూడా అయన హర్షం వ్యక్తంచేశారు.

విదేశాంగ మంత్రిత్వ శాఖ విధాన నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ జి పార్థసారథితో అయన గంటసేపు చర్చించారు.

ఇరాన్‌కు పదివేల టన్నుల అరటిపళ్ళు ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 15— ప్రభుత్వ రంగంలోని అరటిపళ్ళ అభివృద్ధి సంస్థ ఇరాన్‌కు పదివేల టన్నుల అరటికాయల ఎగుమతికి అర్హతు సంపాదించింది.

ఈ ఆర్డర్‌లో మొదటి ఒప్పందం క్రింద డిసెంబరు 17వ తేదీన బొంబాయి రేవునుంచి అరటిపళ్ళు ఎగుమతిచేస్తారు.

భారతదేశపు అరటిపళ్ళకు పశ్చిమాసియాలో మార్కెట్ పెంచటానికి పెరుగుతున్నది.

ఉగ్రవాదుల ఘాతుక చర్య

ఎల్లెందు గ్రామంలో పరికుప్పలు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15— సాయుధులైన అయిదుగురు ఉగ్రవాదులు ఖమ్మంజిల్లాలోని ఎల్లెందు గ్రామ శివార్లలోవున్న పంట పొలాలలోకి మొన్న రాత్రి ప్రవేశించి పి. వెంకటవర్మయ్యకు చెందిన ధాన్యం బస్తాలను, వంట సామగ్రులను, గిడ్డంగులను, ఆయిల్ ఇంజిన్‌ను తగులబెట్టేసట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

ఖాకీదుస్తులధరించిన ముగ్గురువ్యక్తులు పొలంలో ప్రవేశించి, వని చేసుకుంటున్న ముగ్గురిని బెదిరించి జరిపిన ఘాతుక చర్యవలితంగా 29,500 రూపాయల విలువైన ధాన్యం నష్టమైనట్టు తెలుస్తున్నది

పోలీసులకు సమాచారం అందింతకుముందు వారిని బెదిరించి, ఎదుర్కొనుటకు వస్తున్న గ్రామస్తులను బెదిరించుటకు గాలిలో తుపాకులు ప్రేల్చి తప్పించుకుపోయినట్లు ఆ సమాచారంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో రెండు లక్షల పట్టాల పంపిణీ

ఒంగోలు సభలో మంత్రి శ్రీ మండలి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 16— వందవ యతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో రెండు లక్షల పట్టాలు పంచిపెట్టడం జరిగింది. వచ్చే నవంబరులోగా మరొక మూడు లక్షల పట్టాలు పంచిపెట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ వెంగళరావు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక పీటాలామ్మోబెక్‌లో జరిగిన సభలో అయన ప్రసంగించారు.

నాయకులను సామర్థ్యం ప్రతిపదికపైనే ఎన్నిక చేసుకోవడం జరిగింది గాని వలుకుపడిని బట్టి జరుగలేదని, కడచిన రెండు సంవత్సరాల వ్యవధిలో వెంగళరావు ప్రభుత్వం అనాధారణమైన, అద్భుతమైన అభివృద్ధి సాధించిందని అన్నారు.

వెంగళరావు ప్రభుత్వం పడిపోగలదంటూ ప్రజలలో ఒక వర్గం చేస్తున్న ప్రచారాన్ని ఖండించి అయనను బలపరచాలని విద్యామంత్రి కోరారు

ప్రసంగ తెలుగు మహాసభల నిర్వహణ, కృష్ణా, గోదావరి జలాల వివాదం పరిష్కారం మున్నగు విజయాలను ముఖ్యమంత్రి సాధించారని అయన పేర్కొన్నారు.

కృష్ణా, గోదావరి నదులను పెన్నతో అనుసంధానంచేయడంవల్ల ఆంధ్ర నిజామ సాధ్యాగారం కావడమే గాక తమిళనాడుకు కూడా సహాయకరి అవుతుందని శ్రీకృష్ణారావు ఉద్ఘాటించారు

సభకు డాక్టరు బి బి ఎన్ నారాయణ అధ్యక్షత వహించారు

శ్రీయుతులు చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి, బి. వెంకటేశ్వరరెడ్డి తదితరులు, తోట భరతుడు మహ్మద్, జానీ సాహెబ్, శ్రీమతి జీవరత్నం నాయుడు ప్రసంగించారు.

శ్రీ నల్లూరి అదిశేషయ్య వందన సమర్పణ చేశారు.

ఓరియంటల్ హైస్కూల్ ఉపాధ్యాయుడు మంత్రికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ తమకు ఏప్రిల్ నుంచి జీతాలు అందడంలేదని ఫిర్యాదు చేయగా మంత్రి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇ

రాజమండ్రిలోని పొగాకు పరిశోధన కేంద్రం

—వచ్చే నెలలో రజతోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 16—సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సిల్వర్ జూబిలీ ఉత్సవాలు వచ్చే నెల తొమ్మిది మంచి 12వ తేదీవరకు పెద్దఎత్తునజరుగుతాయి.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ ఉత్సవాలను ప్రారంభిస్తాడు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి డైరెక్టరు జనరల్ శ్రీ ఎం. ఎస్. స్వామినాథన్ ప్రారంభోత్సవవరకు అధ్యక్షత వహిస్తాడు.

ఐ.సి.ఎ.ఆర్. డిప్యూటీ డైరెక్టరు జనరల్ డాక్టరు బాంబా, అసిస్టెంట్ డైరెక్టరు జనరల్ డాక్టరు కన్నప్ప, అఖిల భారత కో ఆర్డినేటెడ్ రీసెర్చి ప్రాజెక్టు కో ఆర్డినేటరు డాక్టరు జి. జె. ఎ దేశీల్ ప్రభృతులతోపాటు దేశం నలుమూలల నుంచి, బంగ్లాదేశ్‌నుంచి, నేపాల్‌నుంచి పొగాకు పరిశోధనాసంబంధం కల మొత్తం 50 మంది వైజ్ఞానిక శాస్త్రవేత్తలు, వెయ్యిమంది ప్రతినిధులు ఉత్సవాలలో పాల్గొంటారు.

పదిమంచి 12వ తేదీ వరకు పొగాకు పరిశోధన అభివృద్ధి గురించిన చర్చలు, గోష్ఠులు జరుగుతాయి.

ఈ సందర్భంగా ఈ సెంటరుకు డైరెక్టర్లుగా పనిచేసిన శ్రీ యు. శుక్లా కపాడియా, ఎస్. ఆర్. టి. జి. ఎస్. మూర్తిగార్లకు వన్నాలు జరుగుతాయి.

సహకార కాంగ్రెసు

రాజమండ్రి, డిసెంబరు 16— అఖిల భారత సహకార కాంగ్రెస్ ప్రథమ మహాసభలు న్యూఢిల్లీలో నేషనల్ కోఆపరేటివ్ యూనియన్-ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) ఆధ్వర్యాన వచ్చే ఫిబ్రవరి అయిదు, ఆరు, ఏడుతేదీలలో జరుగుతాయి.

మూడేండ్లకు ఒక సారి జరిగే ఈ కాంగ్రెస్‌కు ఉత్సాహవంతులు పదివేలమందిగా హాజరుకావచ్చునని తూర్పు గోదావరిజిల్లా సహకార విద్యాప్రచారక్ శ్రీ వై. ఎస్. నరసింహారావు తెలిపారు.

కార్మిక సంఘం

రాజమండ్రి, డిసెంబరు 16— ఆంధ్రప్రదేశ్ రెరీ రెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాఫ్ వర్కర్సు యూనియన్‌కు ఆదివారంనాడు శ్రీ ఎన్. వి. చౌదరి చెయిర్మన్‌గా, శ్రీ జి. రామచంద్రరావు కార్యదర్శిగా జిల్లాసంఘం రాజమండ్రిలో మొన్న ఏర్పాటయినది.

శ్రీ ఇ. కోటేశ్వరరావు వైస్ చైర్మన్, శ్రీ కె. వి. వి. సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి, శ్రీ కె. చంద్రారెడ్డి కోశాధికారిగా ఎన్నికయారు.

జేసీస్ క్లబ్బు

రాజమండ్రి, డిసెంబరు 16—స్థానిక జేసీస్‌కు ఇటీవల 76వ సంవత్సరానికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు జి.ఎస్.టి. రాయి అధ్యక్షులు, ఎం. వి. యస్. నాయుడు, కె. విజయకుమార్ ఉపాధ్యక్షులు, కె. ఎస్. రావు కార్యదర్శి, వి. సి. హెచ్. వీరభద్రరావు కోశాధికారి.

కవికి సన్మానం

రాజమండ్రి, డిసెంబరు 15—స్థానిక 'సాహితీమిత్రబృందం' ఆధ్వర్యాన సీతంపేట ఉన్నత పాఠశాలయందు "కళాప్రపూర్ణ" డాక్టరు ఎస్. టి. జ్ఞానానందకవికి ఇటీవల సన్మానం జరిగినది. సభకు శ్రీ వాసిరెడ్డి సీతాదేవ్యాదులు అధ్యక్షత వహించారు. శ్రీ గాదేపల్లి కుక్కుటేశ్వరరావు సభను ప్రారంభించారు. పెక్కుమంది ఉపన్యసించారు.

గూడూరు స్టేషన్‌వద్ద కాలిబాట ఓవర్ బ్రిడ్జి

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్‌కు పురప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 16— దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎం. ఆర్. రెడ్డి మొన్న మధ్యాహ్నం లింక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసునుండివెడుతుండగా రోజల్ ఇక్కడ ఆయనకు గూడూరు పుర ప్రముఖులు సర్వశ్రీ ఎన్. సుబ్బారెడ్డి, వి. శ్రీ నివాసులురెడ్డి, జి. పి. రెడ్డి తదితరులు ఘనస్వాగతం ఇచ్చి గూడూరు రైల్వే ఇంక్వర్ దక్షిణపు వైపున రైలు పట్టాలపై పట్టణం తూర్పు, పడమరప్రాంతాలను కలుపుతూ ఒక ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని నిర్మించవలసిన అవసరాన్ని వివరించినదానిని వెంటనే నిర్మించాలని కోరారు.

గూడూరు పట్టణం పడమర ప్రాంతంలోనే పెక్కువర్గాల వంతలు వున్నాయి. కాలిబాట ఓవర్ బ్రిడ్జిలేని కారణాన బాలకాలికలు అవతిమార్గానికి వెళ్ళడానికి రైల్వే లైన్లను దాటవలసి వస్తున్నదని వారు దక్షిణ రైల్వే జనరలు మేనేజరు శ్రీరెడ్డి దృష్టికి తెస్తూ, రైలుబ్రిడ్జిలను దాటడంలో ప్రమాదాలు జరుగకుండా విచారించడానికి వెంటనే ఈ బ్రిడ్జిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

గూడూరు రైల్వేస్టేషను అభివృద్ధికి కాలు కొన్ని సూచనలు చేస్తూ జి. టి. ఎక్స్‌ప్రెస్, హౌరా మెయిల్ రైలుకు కోటాలు నిర్మాణంచాలని, మద్రాసు, గూడూరు ప్రయాణీకుల రద్దీని పరిగణలు చేయడానికి ఈ రెండు సేవన్లమధ్యలోకన్ ట్రైయిన్లు నడపాలని కోరారు. గూడూరు మంచి ఢిల్లీకి రైలులో ఎగుమతిచేసే పళ్ళంత కొరకు ఒక వ్యాగనును నిర్మాణం చేయాలని స్థానిక సంస్థల వర్తకులు విజ్ఞప్తి చేశారు.

గూడూరు రైల్వేగేట్స్ ప్రవేశద్వారం సమీపాన ఒక రెస్టురాంట్ నిర్మించాలని పట్టణ ముఖ్య కార్మికుల సంఘం ప్రతినిధులు దక్షిణరైల్వే జనరల్ మేనేజరుకు విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞాన వత్రంలోని అంశాలను పూర్తిగా పరిశీలిస్తానని శ్రీ ఎం ఆర్. రెడ్డి వాగ్దానం చేశారు.

'అన్నిగ్రామాలలో అన్నిపైర్లకు శిస్తు రెమిషన్ సాధ్యంకాదు'

—రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 16—అన్నిగ్రామాలకు, అన్ని పైర్లకు రెమిషన్ ఇవ్వడం సాధ్యంకాదు అని అయితే, రెమిషన్‌కు అర్హత కలిగినవాటికి సహాయం చేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. నరసారెడ్డి మొన్న ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో జరిగిన ఎరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ తెలియజేశారు.

సమావేశానికి కర్నూలు జిల్లా పరిషత్ చెయిర్మన్ అధ్యక్షత వహిస్తూ ఇటీవలి తీవ్రమైన వర్షాల ఫలితంగా జిల్లాలో పంటలు బాగా దెబ్బతినిపోయినట్లు పేర్కొంటూ తమిశిస్తు రెమిషన్ ఇవ్వాలని, ఋణాల వసూళ్ళు వాయిదా వేయాలని కోరారు.

మంత్రి శ్రీ నరసారెడ్డి ఇంకా మాట్లాడుతూ సమితుల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు ఇబ్బందులు గురించి వివరించడంలో వారి బాధ్యతను మరచి విస్మరిస్తున్నట్లు కనపడుతున్నదని అన్నారు. పంటలకు శిస్తు రెమిషన్ మంజూరు చేయడం ప్రతి గ్రామంలోను జరిగే పంటల సమస్యకోసంపై ఆధారపడి వుంటుందని ఆయన చెప్పారు.

రైతులకు సబ్సిడీ రేట్లకు ప్రోత్సాహకాలు తదితర వ్యవసాయ అవసరాలకు వస్తువులు సప్లయిచేయడం ఇప్పుడు కేంద్రంగా వున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని. పెక్కుమంది రైతులు ఈ కన్సెషన్ సౌకర్యాలను దుర్వినియోగం చేయడమే అందుకు కారణం అని మంత్రి చెప్పారు. రైతులు సహకరించాలని కోరారు.

వ్యవసాయ ఉత్పత్తులను విడుదల చేయకుండా మూత పెట్టడం ఈ దుర్వినియోగంలో ఒక భాగం అని. దానివల్ల ధరలు వినరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు.

ఈ కారణాలు దృష్ట్యా ప్రభుత్వం చిన్న రైతు ఫదనుంచి కూడా ఎకరానికి క్వింటాల్ చొప్పున చెల్లి వసూలుచేసే విషయం గురించి యోచిస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి తెలియచేస్తూ ప్రొక్యూర్‌చేసే ధాన్యం ధరను పెంచవచ్చునని అన్నారు.

వ్యవసాయ అవసరాలకు సప్లయి చేసే విద్యుచ్ఛక్తి టారిఫ్ రేట్లను ఇప్పటి 20 శాతం నుంచి 16 శాతానికి తగ్గించాలన్న ప్రతిపాదన గురించి విద్యుచ్ఛక్తిబోర్డుతో చర్చించడం జరుగుతుందని అన్నారు.

ఎరువులకు కలిగిన వ్యక్తులు విద్యుచ్ఛక్తి పొదుపుకి పాల్పడిన కారణాన విద్యుచ్ఛక్తి బోర్డుకు ఏర్పడిన నష్టం పాటిల్లినట్లు మంత్రి శ్రీ నరసారెడ్డి పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డులోని పెక్కుమంది ఉద్యోగులు చేయగూడనిపనులు చేస్తున్నారని. వారి దుర్నడతలను అదుపుచేయాలని నేనొకటి కాదు ఐదుసార్లు మంత్రులకు కోరాను. ఎంటల ఫీజు పరికరం ప్రవేశపెట్టాలని ఎమ్మెల్యేలూ, శాసనసభ్యులు శ్రీ మూలాని రామన్న రెవిన్యూ మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైతులు వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుచ్ఛక్తిపై విధించబడిన రేట్లను 20 శాతంనుంచి 12½ శాతానికి తగ్గించాలని కర్నూలు సమితి అధ్యక్షుడు శ్రీ రఘురామిరెడ్డి కోరారు.



కర్నూలుజిల్లాలో జరిగిన అనేక దొంగతనాలలో తిరిగి స్వాధీనం చేసుకున్న వస్తువులు, సైకిళ్ళు

కర్నూలుజిల్లాలో దొంగతనాలుచేస్తున్న ముఠా పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, డిసెంబరు 16- కర్నూలు పట్టణంలోను, జిల్లాలోని పెక్కుచోట్ల వివిధ రకాల నేరాలు ఇటీవలి కాలంలో బాగా పెరిగాయని పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. శ్రీనివాసరావు ఇటీవల పత్రికల వారితో చెప్పారు.

ఈ నేరాలను అరికట్టడానికి ప్రత్యేకంగా డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వి. కాశీనాథ్ పర్యవేక్షణలో ముగ్గురు సబ్-ఇన్-స్పెక్టర్లను శ్రీ పి. శ్యామసుందర్, శ్రీ వి. సి. వేణుగోపాల్, శ్రీ ఎం.ఎ రౌఫ్‌లను నియమించామని ఆయన తెలియచేశారు.

ఈ బృందం జిల్లాలో దొంగతనాలు చేస్తున్న 16 మంది యువకుల ముఠాను పట్టుకున్నట్లు ఆయన చెప్పారు. వీరిలో కర్నూలు, అత్మకూరు, నంద్యాల పట్టణాలకు చెందినవారు వున్నారు. వీరంతా 12-20 సంవత్సరాల మధ్య వయస్కులు.

వీరు మొత్తం 51 దొంగతనాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. ఇందులో 50 ఇళ్ళ దొంగతనాలు, కర్నూలులోని కోదండరామస్వామి దేవాలయం, అత్మకూరులోని బాలేశ్వరి దేవాలయంలో దొంగతనంచేసినవి ఆంతేగాక ఈముఠా అత్మకూరులో 20 సైకిళ్ళు దొంగతనం చేసింది. కర్నూలు, అత్మకూరు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో 16 చిన్న దొంగతనాలు చేశారు.

పోలీసులు వీరివద్దనుంచి దాదాపు 25 వేల రూపాయల విలువగల ఆస్తిస్వాధీనం చేసుకున్నారు.

ఆర్థిక కార్యక్రమం అమలులో సేవా సంస్థల ప్రముఖపాత్ర

నిడదవోలులో ఆర్థికశాఖ మంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, డిసెంబరు 16 — పదు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన శ్రీ కొత్తపల్లి శ్రీరాములు, కనకమ్మ లయన్స్ ఆడిటోరియంకు ఆర్థిక, సమాచార శాఖల మంత్రి శ్రీ పేదల రంగారెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఆనందర్యంగా అయిన ప్రసంగిస్తూ యువకులలోను, విద్యార్థులలోను కళాభిరుచి పెరగాలని, శిక్షణ ప్రోత్సహించవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని జయప్రదంగా అమలుజరపడంలో సేవాసంస్థల ప్రముఖ పాత్ర సంగతిని మంత్రి ప్రస్తావించి, ఇందుకు కొన్ని గ్రామాలను దత్తతీసుకొనవలసిందిగా అట్టి సంస్థలను విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి తన ప్రసంగం ప్రారంభంలో, నృత్య, నాటక కళలను ప్రోత్సహించే దృష్టితో, మూడు కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 25 ఆర్టు థియేటర్ల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని ప్రకటించారు.

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, ఒక్కొక్క థియేటర్ నిర్మాణానికి అందవలసిన ఖర్చు ఏడు లక్షల రూపాయలలో సగం మంజూరుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని. నిర్మాణం జరుగవలసిన వంటి తిరుమల తిరుపతి దేవస్థానం ఇస్తానన్నదని మిగతా మొత్తాన్ని స్థానిక ప్రజలు సంతరించాలని అన్నారు. వర్తమాన సంవత్సరంలో ఈ కార్యక్రమం నాలుగయిదుచోట్ల ప్రారంభమవుతుందని మంత్రి అశించారు. సంక్షేమ కార్యక్రమాలు అమలుజరపడానికి సేవా సంస్థలకు ఒక కోటి రూపాయలు ఆర్థిక సహాయమిచ్చే ప్రతిపాదనను వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో చేర్చే సంగతిని ఆలోచిస్తున్నామని మంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

లయన్స్ క్లబ్బుకు అభినందనలు

అడిటోరియంలోని రంగస్థలానికి వ్యాయామశాల మంత్రి శ్రీ అనిల్ వాషా ప్రారంభోత్సవం చేస్తూ, లయన్స్ క్లబ్ సేవలను అభినందించి, ఈ క్లబ్ తన కార్యకలాపాలను మారుమూల గ్రామాలకు కూడా విస్తరించవలసి వస్తే బాగుంటుందని అన్నారు.

నిడదవోలులో జిల్లా మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయవలసిందిగా లయన్స్‌క్లబ్ చేసిన అభ్యర్థన సంగతిని వ్యాయామశాల మంత్రి ప్రస్తావించి, ఈ వ్యవహారాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించి తీసుకొనవలసిందిగా అట్టి సంస్థలను విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి తన ప్రసంగం ప్రారంభంలో, నృత్య, నాటక కళలను ప్రోత్సహించే దృష్టితో, మూడు కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 25 ఆర్టు థియేటర్ల నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని ప్రకటించారు.

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, ఒక్కొక్క థియేటర్ నిర్మాణానికి అందవలసిన ఖర్చు ఏడు లక్షల రూపాయలలో సగం మంజూరుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని. నిర్మాణం జరుగవలసిన వంటి తిరుమల తిరుపతి దేవస్థానం ఇస్తానన్నదని మిగతా మొత్తాన్ని స్థానిక ప్రజలు సంతరించాలని అన్నారు. వర్తమాన సంవత్సరంలో ఈ కార్యక్రమం నాలుగయిదుచోట్ల ప్రారంభమవుతుందని మంత్రి అశించారు. సంక్షేమ కార్యక్రమాలు అమలుజరపడానికి సేవా సంస్థలకు ఒక కోటి రూపాయలు ఆర్థిక సహాయమిచ్చే ప్రతిపాదనను వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో చేర్చే సంగతిని ఆలోచిస్తున్నామని మంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

లయన్స్ క్లబ్బుకు అభినందనలు

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ సి. రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

అంతకుముందు బండ్లు, మోటారు కారు, మోటారు సైకిళ్ళతో పెద్ద ఊరేగింపు జరిగింది. ప్రధాన మంత్రి ఆర్థిక కార్యక్రమాలకు మద్దతుగా వీటిలో ఒక్కొక్కటి ఇరవై వాహనాలు ఊరేగింపులో పాల్గొన్నాయి.

టూర్‌స్టాయ్ లైబ్రరి ప్రారంభోత్సవం

ఆ తర్వాత మంత్రి శ్రీ రంగారెడ్డి "ఇస్కస్" ఆధ్వర్యాన టూరిస్ట్ లైబ్రరికి ప్రారంభోత్సవంచేస్తూ, అవసర సమయాలలో నిజమైన స్నేహదేశం సోవియట్ రష్యా అని ఋజువైందన్నారు. లయన్ తన ప్రసంగం కొనసాగిస్తూ 80 పరిశ్రమలు నెలకొల్పడానికి సోవియట్ రష్యా మన దేశానికి సహాయపడిందని, ఆ దేశంలోని నిపుణుల అనుభవాలు, నైపుణ్యాలు మన దేశంలో పారిశ్రామిక వాణిజ్యాభివృద్ధికి ఉపయోగపడుతున్నాయని వివరించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేపట్టిన అవసరాన్ని మంత్రి శ్రీ రంగారెడ్డి ఉద్ఘాటించారు.

గోర్కి స్కూల్ లిటరేచర్ రష్యన్ లాంగ్వేజ్‌కి వ్యాయామశాలమంత్రి శ్రీ అనిల్ వాషా ప్రారంభోత్సవంచేస్తూ, ఈ సంస్థను బాగా ఉపయోగించుకొనవలసిందిగా విద్యార్థులకు హితవు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ "ఇస్కస్" ఉపాధ్యక్షుడు శ్రీ బి. పి. ఎల్. ఎన్. రాజు, పెనుగొండ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కొండి మురి శ్రీరామచంద్రమూర్తి ప్రభృతులు ప్రసంగించారు. శాసనసభ్యుడు శ్రీ ఎ. హనుమంతరావు సభకు అధ్యక్షత వహించారు.

విపరీ ప్రాంతాలలో ఎదిరిస్తున్న జర్నలిస్టులకు ఎక్రిడిటేషన్ వంటి సౌకర్యాలను వర్తింపచేయవలసిందిగా కోరుతూ ఆర్థిక సమాచార శాఖల మంత్రికి నిడదవోలు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఒక వినతిపత్రం సమర్పించారు.

'కాకినాడ ఎరువుల ఫ్యాక్టరి తరలింపు జరగబోదు'

ముఖ్యమంత్రి నిర్వంద్వ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 16—నాగార్జున ఎరువుల ఫ్యాక్టరీ విషయమై ఎవ్వరికీ అందోళన చెందనవసరంలేదని. ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పితే అది ఒక్కటీ తూర్పుగోదావరిజిల్లా కేంద్రమే కాక యావదాంధ్ర దేశానికి గొప్ప ప్రయోజనకారి కాగలదని మొన్న శాసనసభ్యులతో కాకినాడ నుంచి వెళ్ళిన ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేసినట్టు ప్రతినిధి వర్గంలో ఒకరు చెప్పారు.

ఎరువుల ఫ్యాక్టరీ విషయమై వచ్చిన వదంతులను ముఖ్యమంత్రి దృష్టికి తేవడానికి జిల్లాపరిషత్తు చెయిర్మన్ శ్రీ ఎస్. వి. పి. సి. సత్యనారాయణరావు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు నాయకత్వాన జిల్లాలోని ఎమ్మెల్యేలు శాసన సభ్యులు సమితుల అధ్యక్షులు విశాఖపట్నంలో వున్న ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్ళారు.

ఎరువుల ఫ్యాక్టరీకి నాగార్జున సంస్థవారికి ప్రభుత్వం సహాయం, ప్రభుత్వం పరంగా చేకూర్చవలసిన ఆర్థిక వనరుల గురించి చర్చించడంకోసం 18, 19 తేదీలలో న్యూఢిల్లీలో కేంద్ర నాయకులను కలుసుకోవడానికి తాము వెడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారట.

ఎరువుల ఫ్యాక్టరీ అవసరాలకు కావలసిన నీరు, విద్యుచ్ఛక్తి సదుపాయాలను కల్పించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా ఏర్పాట్లను కొనసాగిస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరించారని కూడా తెలిసినది.

శ్రీకాకుళంలో 200 మంది జనసంఘ కార్యకర్తలు కాంగ్రెసులో చేరిక

శ్రీకాకుళం, డిసెంబరు 16—మాజీ శాసనసభ్యులు సత్యం శ్రీ త్రివుదాన రాఘవదాసు ఒక ప్రకటనలో భారతీయ జనసంఘ్ శ్రీకాకుళంశాఖ కార్యదర్శి శ్రీ వై. వి. హనుమంతరావు తన 200 మంది అనుచరులతో సహా జనసంఘ్‌కు రాజీనామా ఇచ్చి కాంగ్రెసు పార్టీ అధ్యక్షులకోసం డి.సి.సి. అధ్యక్షుని కలుసుకున్నట్టు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రేపే ఎరిపాలన జనప్రదంగా పూర్తయిన సందర్భంలో, ఆయనను అభినందించడానికి ఇక్కడి ఏర్పాటైన బహిరంగసభలో శ్రీ వై. వి. హనుమంతరావు, ఆయన అనుచరులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపర్చడానికి తాము కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు బహిరంగ ప్రకటన చేశారని అయిన పేర్కొన్నారు.

శ్రీ టి. రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో సర్వశ్రీ బి. రాజగోపాలరావు (ఎం.పి), వి. రంగదాసు, అప్పలనరసింహం, తుక్క శ్రీమతి ఎస్. లక్ష్మి, డి. కొండబాబు (పి.సి.సి. కార్యదర్శి) ప్రసంగించగా మేకా శ్రీ హనుమంతరావు ప్రభృతులను కాంగ్రెసు పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీ డి. గణపతిరావు వందన సమర్పణ చేశారు.

ఒంగోలులో బ్యాంకి సేఫ్ తాళంచెవులు స్వాధీనం: ఒకని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 16— ఇక్కడి సంతపేటలో నివసిస్తున్న ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి మేనేజరు శ్రీ ఎ. దక్షిణామూర్తి ఇంట్లో దొంగిలించబడిన బ్యాంకి సేఫ్ తాళంచెవుల గుర్తిని పట్టణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీధరరెడ్డి వశపరుచుకొని రాజులి గ్రామానికి చెందిన వాలేటి హనుమయ్య అనువానిని అరెస్టు చేశారు.

ముగురు హరిజనులకు గ్రామాధికారి పదవులు

దూసుపర్తి, కొలచినకోట, శ్రీపవగుంటలలోని గ్రామాధికారి పదవులకు ముగురు హరిజనులను నియమించినట్టు ఒంగోలు తహసీల్దారు శ్రీ ఎస్. కాశీనాథ్ ఇక్కడి ఆంధ్రజ్యోతి విలేకరికి తెలిపారు. ప్రకాశం జిల్లాలో గ్రామాధి పదవులకు హరిజనులను నియమించడం ఇదే ప్రథమమని ఆయన అన్నారు.

కాకినాడలో మహిళల హాస్టాఫిసు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 16— ఇక్కడి దేవాలయం వీధిలో ఏర్పాటైన మహిళా ఉద్యోగులు ఏర్పరచే తరహాలో కొత్తగా ఏర్పడిన మండలి సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రీదేవి ప్రారంభోత్సవంచేస్తూ, అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని ఎతర ఉద్యోగ కేంద్రాలలోని మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయడానికి తమ మండలి పాటుపడుతుందని అన్నారు.

కాకినాడలో త్వరలో ప్రారంభమయే మహిళా సూపరింటెండెంట్‌లతో ఒక కాంటరులో హాస్టల్‌ఫాలం అమ్మకాలు కొనసాగించడానికి అమలైన సంసిద్ధతను తెలియచేశారు.

మహిళా ఉద్యోగుల తరహా కార్యాలయం ప్రారంభోత్సవానికి శాసనసభ్యురాలు శ్రీమతి గిడ్డి కమలాదేవి అధ్యక్షత వహించారు. సభలో హాస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ బలరామ్ మాట్లాడుతూ కాకినాడ పౌరులకోసం కల్పించిన సౌకర్యాలను గురించి సమీక్షించి స్థానిక పీటాలిక్ అసోసియేషన్ కోరిక మేరకు త్వరలో ఇక్కడి ఒక పీటాలిక్ కాంటరీను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

తదుపరి కాకినాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎన్. కృష్ణాజీ మాట్లాడారు. మహిళల హాస్టాఫీసు పక్కన బాస్కుమాస్టరు కుమారి వి. శేషమ్మ వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళంలో శ్రీ బాపు చిత్రకళా ప్రదర్శన

శ్రీకాకుళం, డిసెంబరు 16— స్థానిక బార్డర్ ఆర్టు కాలేజ్ స్టుడెంట్స్ అసోసియేషన్ అధ్యర్యాన ప్రముఖచిత్రకారులు సినీ దర్శకులు శ్రీ "బాపు" చిత్రకళా ప్రదర్శన ఇటీవల విశాలాంధ్ర ట్యూటోరియల్ కాలేజీలో బి. టి. శ్రీ ఎ. వి. రమణారావు ప్రారంభించారు.

సుమారు 1500 మంది ఈ ప్రదర్శనను తిలకించారు.

పేద బాలికల వివాహాలు

రాజమండ్రి మహిళల లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 16— ఆర్థికంగా వెనుకబడినవారు, చాలా పేదవారయిన అయిదుగురు బాలికలకు రాజమండ్రి లయన్స్ లేడీస్ క్లబ్ యువజన వెళ్ళ హాల్‌లో మొన్న వివాహాలు జరిగాయి. అంతర్జాతీయ మహిళా సంవత్సరం కార్యక్రమాలలో భాగంగా ఈ వివాహాలు జరిగాయి. రోజూ కూలిచేసుకొని పొట్టపోసుకునేవారిలో ఈ బాలికల వివాహాలు జరిగాయి.

ఈ బాలబాలికల కులాలు ఒకటే కట్నాలులేవు. హిందూ ధర్మశాస్త్రం ప్రకారం ఈ వివాహాలు జరిగాయి. లయన్స్ లేడీస్ క్లబ్‌లో ఒక్కొక్కరు ఒక్కొక్క వివాహం జరిపించారు. వారి పేర్లు ఇవి: లయన్స్ లేడీస్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి డాక్టరు వి. మాలతి, క్లబ్ కార్యదర్శిని ఎమ్. బృందావతి, వి. లక్ష్మి సూర్యనారాయణ, జి. రాజ్యలక్ష్మి, వి. కమలాక్షి.

ఇలా ఇంతమంది బాలికల వివాహం ఒకే రోజు జరిపించడం 324 సి లయన్ జిల్లాలో ఇదే మొదటిసారని అంటున్నారు.

లయన్స్ జిల్లా గవర్నరు శ్రీ డి వి. సుబ్బారావు, లయన్స్ ఎక్స్‌టెన్షన్ కమిటీ చెయిర్మన్ శ్రీ వై. చిరంజీవరావు ఈ వివాహాలకు హాజరై, లయన్స్ లేడీస్ క్లబ్ కృషిని ప్రశంసించారు. లయన్సు జిల్లా గవర్నరు 58 రూపాయలు వివాహంగా ఇచ్చారు. రాజమండ్రి లయన్సు క్లబ్బు అధ్యక్షుడు శ్రీ పల్లాది రామారావు లయన్సు క్లబ్ ప్రాంతీయ చెయిర్మన్ శ్రీ వి. సూర్యనారాయణమూర్తి, జిల్లా లయన్సు క్లబ్బు మాజీ డిప్యూటీ గవర్నరు శ్రీ ఎస్. రామచంద్రరావు, మాజీ అధ్యక్షుడు డాక్టరు వి. ప్రభాకరరావు కూడా ఈ వివాహాలకు హాజరయ్యారు.

పశ్చిమగోదావరి జిల్లాలో రైతులకు 3.6 కోట్ల ఋణం

—స్టేట్ బ్యాంకి ఇచ్చినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, డిసెంబరు 16— పశ్చిమ గోదావరి జిల్లాలో 14 వందలమంది కౌలుకులకు 3.6 కోట్ల రూపాయలతో సహా, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఒకటి న్నర లక్షల మంది కౌలుదారులు 40 కోట్ల రూపాయల ఋణం స్టేట్ బ్యాంకి ఇచ్చింది. సంవత్సరాలని స్టేట్ బ్యాంకి ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే స్టేట్‌బ్యాంకి ప్రాంతీయ మేనేజరుగా పనిచేసిన అధ్యక్షత వహిస్తూ, ఆ బ్యాంకి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ మేనేజరు శ్రీ సాలమన్ రాజ్ ఈ సంగతి విన్న చెప్పారు.

జాతీయం చేసిన బ్యాంకులు కల్పించే సౌకర్యాలను ఉపయోగించుకొనవలసిన దిగా పన్నులకు రైతులకు, పన్నులకు వ్యవసాయ కార్మికులకు ఆయన సలహా చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలకు స్టేట్‌బ్యాంకి అందజేసే ఆర్థిక సహాయం రెండవదశను వెల్లడిస్తూ ఆయన ఈ సలహా ఇచ్చారు. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను పెంచడానికి ప్రాంతీయ స్టేట్‌బ్యాంకి మూడవ దశ కార్యక్రమం ప్రారంభమయింది. ఇంతవరకు ఇటి 18 ప్రాంచిలను ప్రారంభించ

క్రిష్టమస్, సంక్రాంతి సందర్భముగా
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మా శుభాకాంక్షలు !

పెరిగిపోతున్న ధరలపైయుద్ధముప్రకటన!
మిల్లువారు మరియు శ్రీసిల్కోసూపర్ షోరూమ్
మేనేజ్‌మెంటువారు శీర్షకయిబడ్డవలు!!

బేరలు వివరములు	మార్కెట్ రేట్లు	శ్రీ సిల్కోవారిరేట్లు
జరీనాచీర 13.	రు. 78-40	57-50
అమెరికన్ ఆర్గంజా	68.75	53-90
సాదాజీలుడేవల	85-00	70-00
ఊలు డబుల్ ప్రింట్	135-00	100-00
నైలెక్స్ ప్రింట్ చీర	80-00	55-00
నైలెక్స్ సాదాచీర	62-00	45 00
సెమ్మిస్ ప్రింట్ ప్రియచీర	91-70	73-35

ప్లాంటింగు, షర్టింగు వివరములు

100% టెరికాట్ ప్లాంటింగ్ బట్టలు	75-00	(1.10 మీ) (1-50 మీ)	55-44 30-60
80x20 జకార్ట్ ప్లాక్ బట్టలు	48.60		

ఈ సదవకాశము నొందవలసినదిగా!
శ్రీసిల్కోసూపర్ షోరూమ్
బీసెంటురోడ్ విజయవాడ.2 ఫోను 76912

తన తండ్రి నెత్తుటితో తడిసిన భూదేవిమీద
ప్రమాణం చేసి పగసాధించాలనుకుంటే!
తన భర్త, చనిపోయిన పుణ్యధ్వజంలో,
ఆ నున్నాగుడు చప్పిదయ్యమై తిరగటానికి
వీల్లేదని తన తల్లే కొడుకుమీద
తిరగబడితే ఏమౌతుంది—చూడండి!

శ్రీ సురేష్ ప్రొడక్షన్స్
నోగ్గాడు
నిర్మాత డి. రామానాయుడు దర్శకత్వం కె. బాపయ్య
.... డిసెంబర్ 19 విడుదల ....
(ఉదయం ఆటతో ప్రారంభం)

నేడే ప్రారంభోత్సవం! * ఉ॥గం. 10.లకు
రూపమ్స్ టెక్స్‌టైల్ షాపింగ్ సెంటర్
బీసెంటురోడ్డు * విజయవాడ-520002

షాపింగ్—దానికదే ఒక కళ. మీకు కావలసిన వస్త్రాలకు ఒక చోటనుంచి మరొక చోటకు తిరగనక్కరలేదు. ఒక మంచిచోట షాపింగ్‌వల్ల మీకు కాలం, శక్తి, డబ్బు కలిసివస్తాయి.

రూపమ్స్ మీ వస్త్రాల అవసరాలన్నీ ఒక్కచోటనే తీర్చగలదు. దీనివల్ల ప్రయాస, విసుగూ తగ్గుతాయి.

రూపమ్స్ టెక్స్‌టైల్ షాపింగ్ సెంటరు విజయవాడలో ఒక సాటిలేని విచిత్రప్రయోగం. ముక్కులుమూటకట్టే చిన్నారిపాపల ఉడుపులనుంచి, అందాలుచిందే సూటింగులు, సొగసులీనే చక్కని చీరలవరకు మీ బహుళావసరాలను తీర్చడానికి ఇది ప్రవేశపెట్టబడింది.

రెండవ టెస్ట్‌లో ఆస్ట్రేలియాపై వెస్ట్ ఇండీస్ ఘన విజయం

—ఇన్నింగ్స్, 87 పరుగుల తేడాతో గెలుపు

పెర్త్, డిసెంబరు 16—ఆస్ట్రేలియా, వెస్టు ఇండీస్ మధ్య జరుగుతున్న క్రికెట్ టెస్టు పోటీలలో నేడు రెండవ టెస్టులో ఆస్ట్రేలియాను వెస్టు ఇండీస్ ఇన్నింగ్స్ 87 పరుగుల తేడాలో ఓడించింది.

వెస్టుఇండీస్ హాన్సు బౌలర్ రాబర్ట్స్ ఏడు ఆస్ట్రేలియన్ వికెట్లను నష్టపరచి తమ జట్టుకు ఘన విజయం సాధించి పెట్టారు. ఆయన బౌలింగ్‌లో ఆస్ట్రేలియా 54 పరుగులు మాత్రమే చేసింది.

వెస్టుఇండీస్ జట్టులో హాన్సు మీడియం పేసర్ బెర్నార్డ్ జూలీ మూడు వికెట్లు నష్టపరచారు.

ఆస్ట్రేలియా బ్యాటింగ్ చాలా అధ్వాన్నంగా వుంది. గ్రెగ్ చాపర్ 43 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా జట్టులో అతనే ఎక్కువ స్కోర్.

ఇప్పటివరకు జరిగిన రెండు వెస్టు పోటీలలో ఆస్ట్రేలియా, వెస్టుఇండీస్‌లు చెరొక పోటీ గెలచుకున్నాయి.

మూడవ వెస్టు పోటీ డిసెంబరు 26వ తేదీన మెల్‌బోర్న్‌లో ప్రారంభమౌతుంది.

238 పరుగులకు ఈస్ట్‌జోన్ ఆలౌట్

రంగ్రా, డిసెంబరు 16—ఇక్కడి జరుగుతున్న దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు ఆఖరి రోజున ఈస్టు జోన్ జట్టు 238 పరుగులకు ఔటయింది. స్కోర్: ఈస్టుజోన్ మొదటి ఇన్నింగ్స్ 252. రెండవ ఇన్నింగ్స్ 238. నార్త్‌జోన్ మొదటి ఇన్నింగ్స్ 289.

న్యూజిలాండ్ పర్యటించే భారత క్రికెట్ జట్టు కెప్టెన్

బెంగళూరు, డిసెంబరు 16—న్యూజిలాండ్, వెస్టుఇండీస్‌లు పర్యటించనున్న భారత జట్టు కెప్టెన్ ఎన్నిక 18, 19 తేదీలలో బొంబాయిలో జరగనున్న సెలక్షన్ కమిటీ సమావేశంలో జరుగుతుందని కమిటీ చైర్మన్ శ్రీ సి.డి. గోపీనాథ్ నిన్న ఇక్కడ చెప్పారు.

అఖిల భారత బొగ్గుగనుల ఉద్యోగుల క్రీడలు

కొత్తగూడెం, డిసెంబరు 16—అఖిల భారత బొగ్గుగనుల ఉద్యోగుల మూడు రోజుల క్రీడోత్సవాలు వచ్చే జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీవరకు ఎలాహాబాద్‌లో జరుగుతాయి. ఇందులకు సింగరేణి బొగ్గుగనుల సంస్థ విస్తృతంగా ఏర్పాట్లు చేసున్నది. ఈ పోటీలలో బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు చెందిన దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొనగలరని అనుకుంటున్నారు.

మొక్కలకు లాభకరమైన "ఎగ్రోమిన్" స్ప్రే మందు ఏరీస్ సంస్థచే విడుదల

బొంబాయి, డిసెంబర్ 16—బొంబాయిలోని ఏరీస్ అగ్రో-వెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇటీవల ఎగ్రోమిన్ ప్లాంట్ ట్రెయింట్‌ను ప్రవేశపెట్టింది. ఇది బిలేటెడ్ రూపంలో మొక్కలకు పోషకపదార్థంగా ఉపయోగపడుతుంది.

ఎగ్రోమిన్ బిలేటెడ్ రూపంలోవున్నందున మొక్కలపై దీనిని చల్లితే, త్వరితంగా పీల్చబడి మొదట స్ప్రే చేసిన కొంచెం రోజులలోనే పరిణామం కనపడుతుంది. ఈ దేశంలో దీనిని పంటలకు ఉపయోగించిన రైతులకు వారి పంటల దిగుబడి 28 శాతంనుంచి 54 శాతానికి పెరిగింది.

ఎగ్రోమిన్‌లో రాగి, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, ఇనుము, మొలిబ్డెనం, బోరన్ వున్నాయి. దీనికి పరిమితమైనదేనని నిర్ణయించడం జరిగింది. ఎకరం పొలంలోని మొక్కలకు చల్లే ఎగ్రోమిన్‌కు 20 రూపాయలు మాత్రం వెచ్చించవలసి వుంటుంది. పెద్దకు రెండు మాత్రం దీనిని చల్లితే సరిపోతుందని ఏరీస్ అగ్రో-వెట్ ఇండస్ట్రీస్‌వారు తెలిపారు.

రమిళనాడు పంథా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 19వ తేదీన నగరి కోయిల్‌లో జరుగుతుందని శ్రీ పి. రామచంద్రన్ 14వ తేదీన మదురైలో ప్రకటించారు.

దులీప్ ట్రోఫీ సెమి-ఫైనల్స్‌లో సౌత్‌జోన్ గెలుపు

బెంగళూరు, డిసెంబరు 16—దులీప్ ట్రోఫీ క్రికెట్ సెమి-ఫైనల్స్‌లో సెంట్రల్ జోన్ నేడు బొంబాయి టీమ్ తో ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది.

నేడు ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోన్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 114 పరుగులకే అంత ఔటయ్యారు.

స్కోర్, సెంట్రల్ జోన్ మొదటి ఇన్నింగ్స్ 381. రెండవ ఇన్నింగ్స్ 114. సౌత్ జోన్ మొదటి ఇన్నింగ్స్ 318.

అయిదు నెలలుగా జీతాలు లేని టీచర్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, డిసెంబరు 16—అమ్మాయిల్ల బాలురుకు అత్రిమ పాఠాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కనీసం అయిదు నెలలుగా జీతాలు రావటంలేదు.

అప్పులు పుట్టక వారు పెద్దు ఇక్కట్లు గురిఅవుతున్నారు.

అలాగే వారు తాము పనిచేస్తున్న విద్యా సంస్థలు చేయిస్తున్నా, వారి కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా జీతాలను మాత్రం ఇవ్వటంలేదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

నటనకు సరికొత్త నిర్వచనం!
జగత్‌విఖ్యాత నటుడు
పద్మశ్రీ శివాజీగణేశన్...
మహోన్నత నటన!
కళావాచస్పతి
శ్రీజగ్గయ్య
కంచుకంఠంతో...
చిత్రకళావారి

డిసెంబర్ 25 విడుదల!
ఉదయం ఆటతో!

పెద్దమనిషి
రచన: రాజశ్రీ · సంగీతం: M.S. విశ్వనాథన్ · సత్యం
నిర్మాత: M.A. రెడ్డి * దర్శకత్వం: మాధవన్ * శ్రీఫిలింస్
VEEKAY



క్రిస్టమస్ శుభాకాంక్షలతో
డిసెంబర్ 25 విడుదల! ఉదయం ఆటతో
రాజ్‌కపూర్, రణధీర్‌కపూర్, రేఖా, ప్రేమ్‌నాథ్ & దారాసింగ్ నటించిన
RAJ KAPOOR'S DHARAM KARAM
రాజ్‌కపూర్:
ధరమ్ కరమ్
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: రణధీర్‌కపూర్
సంగీతం: R.D. బర్మన్
శ్రీఫిలింస్ వారి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao. Resident Editor: Nandury Ramamohana Rao.